AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 163 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 22-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




బీజేపీ దానిని ఆపకుంటే మా ప్రతిఘటనను ఢిల్లీకి వినిపిస్తాం: మమతా బెనర్జీ



బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో 19కి పెరిగిన మృతుల సంఖ్య.

## 'అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీని అణచి వేయలేరు'

### 'తడిగుడ్డతో గొంతులు కోయగల వ్యక్తి చంద్రబాబు.

అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీని అణచి వేయలేరని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు మరోసారి స్పష్టం చేశారు.

చంద్రబాబు, లోకేష్ కుట్రలకు కొందరు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని, అలాంటి వారికి ప్రమోషన్లు ఇస్తున్నారని అంబటి మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పిచ్చి చేష్టలను చూసి జనం విస్తుపోతున్నారని అంబటి ధ్వజమెత్తారు.



గుంటూరు: అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీని అణచి వేయలేరని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు మరోసారి స్పష్టం చేశారు. చంద్రబాబు, లోకేష్ కుట్రలకు కొందరు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని, మిగతా 2లో

### ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే.. జరిగే పరిణామాలకు బీజేపీదే బాధ్యత



మంద బలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.

.ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు.

మంద బలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

### ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారు..

## ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలి

### ఆధారాలు చూపించాం కాబట్టే కోర్ట్ రిమాండ్ కు పంపింది: అనిత

ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోంమంత్రి అనిత అన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై ఏపీ హోం మంత్రి వివరణ

రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

ప్రతీ పోలీస్ స్టేషన్ కు రెండు డ్రోన్లు అందిస్తామని వెల్లడి



మడకశిర: ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోంమంత్రి అనిత అన్నారు. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి ఆమె వ్యాఖ్యలు చేశారు.ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని పేర్కొన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకుంటే రిమాండ్‌కు ఇవ్వరు కదా అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని పేర్కొన్నారు. మిగతా 2లో

## ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదు




- వైసీపీ నేత రమేశ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు.. మంత్రి రాంప్రసాద్ స్ట్రాంగ్ వార్నింగ్
- సోషల్ మీడియాలోనూ ఇష్టమొచ్చిన పోస్టులు పెట్టినా ఊరేకోమని హెచ్చరించారు. మిగతా 2లో

మన తెలుగు బిడ్డను ఉత్సాహపరుద్దాం

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు.

ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు.

ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది.

### గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే

## అతిపెద్ద ఎకో సిస్టం

### హంపి సాధించిన విజయం పట్ల గర్వంగా ఉంది'.

### గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ.. డిక్లరేషన్ విడుదల

అమరావతి: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు మిగతా 2లో



## వైసీపీని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోంది



- లేని లిక్కర్ కేసు బనాయించి వైసీపీని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందన్న సుబ్బారెడ్డి
- పార్లమెంటు సమావేశాల వేళ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపాటు
- జగన్ కు భద్రత కల్పించడంలో ప్రభుత్వ విఫలమయిందని విమర్శ మిగతా 2లో

## 20 ఏళ్లుగా కోమాలో.. సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' కన్నుమూత



సౌదీ అరేబియా ప్రిన్స్ అల్‌వలీద్ బిన్ ఖలెద్(36) ఇక లేరు.

సౌదీ అరేబియా ప్రిన్స్ అల్‌వలీద్ బిన్ ఖలెద్(36) ఇక లేరు. గత 20 ఏళ్లుగా మిగతా 2లో

## హమాస్ కమాండర్ బషర్ థాబెట్ హతం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ సైనిక దళం గాజాలో 75 ఉగ్రవాద లక్ష్యాలపై దాడి చేసింది.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ సైనిక దళం గాజాలో 75 ఉగ్రవాద లక్ష్యాలపై దాడి చేసింది. ఫలితంగా నగరంలో దట్టమైన పొగతో పాటు మిగతా 2లో

## ఎన్నికల్లో ఇషిబాకు ఎదురుదెబ్బ?

జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా సారథ్యంలో అధికార కూటమికి జరిగిన ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగులుతుందని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి.



టోక్యో: జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా సారథ్యంలో అధికార కూటమికి మిగతా 2లో

### హిందువులు నిధుల కోసం యాచించాల్సిన దుస్థితి ఎందుకు?




- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే పండుగలకు ప్రత్యేక నిధులు
- హిందువులు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామన్న బండి సంజయ్
- హిందూ ఉత్సవాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తామని వెల్లడి

హిందువులు పన్నులు, విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లిస్తూ, ప్రభుత్వ ఖజానాకు మిగతా 2లో

42 శాతం శాతం రిజర్వేషన్ల అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు.

మహారాష్ట్రలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే.

భాషల మధ్య చర్చలు జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది

తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది.

పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, సెటిల్ అవ్వడానికి, ట్రావెల్ చేయడానికి హైదరాబాద్‌కి రావొచ్చని పోస్టర్‌లో అర్థమవుతుంది.

'మీరు ఏ భాష మాట్లాడినా, ఏ దుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా.. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది' అని పేర్కొన్నారు.

### జాతీయ భాషపై చర్చ వేళ.. మా రాష్ట్రం


## అందరినీ ఆహ్వానిస్తోంది

### ఈ నెల 24న మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..

### హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది'

### ఆర్థిక అభివృద్ధే అవసరం

### బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలి



లేబర్, ట్యాలెంట్ అనేది భాషపై ఆధారపడి ఉందని, ఆర్థిక అభివృద్ధే అవసరమని సీఎం రేవంత్ అర్థం చేసుకున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు.

దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు .మహారాష్ట్రలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో మిగతా 2లో

### కల్లు కాంపౌండ్ బంద్ చేసి చూడు..వేటాడుతాం!



- లిక్కర్ మాఫీయాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.
- కల్లు కాంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయని అన్నారు.
- ఉప్పల్‌లో తాటి చెట్లు కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

లిక్కర్ మాఫీయాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మిగతా 2లో

## 20 ఏళ్లుగా కోమాలో.. సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' కన్నుమూత

కోమాలో ఉన్న ఆయన..కన్నుమూశారు. ఈ కారణంగానే సౌదీ అరేబియా స్లీపింగ్ ప్రి?న్స్‌గా ఈయనకంటూ ఓ పేరు ముద్రపడిపోయింది. ప్రిన్స్ అల్‌వలీద్ బిన్ ఖలెద్ సౌదీ అరేబియా రాజ కుటుంబానికి చెందినవారు. ఆయన ప్రిన్స్ ఖలెద్ బిన్ తలాల్ అల్ సౌద్ పెద్ద కుమారుడు. 2005లో లండన్‌లోని మిలిటరీ అకాడమీలో చదువుకుంటున్న టైంలో ఖలెద్ కారు ప్రమాదంలో గాయపడ్డాడు. మెదడులో రక్తస్రావం జరిగి.. వెంటిలేటర్‌పై కోమాలో ఉంటూ ఓ ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖలెద్ కోసం అమెరికా, స్పెయిన్ నుండి నిపుణులు కూడా చికిత్స అందించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. జూలై 20న రియాద్‌లో అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది.

## హమాస్ కమాండర్ బషర్ థాబెట్ హతం

మంటలు ఎగసిపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం.. హమాస్ కమాండర్ బషర్ థాబెట్‌ను ఐడీఎఫ్ హతమార్చింది. హమాస్ అభివృద్ధి ప్రాజెక్టుల విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్న సీనియర్ కమాండర్ బషర్ థాబెట్ మృతిని ఇజ్రాయెల్ రక్షణ దళాలు ధృవీకరించాయి. హమాస్ ఆయుధ ఉత్పత్తి, పరిశోధన కార్యకలాపాలను పర్యవేక్షించడంలో పేరొందిన థాబెట్.. ఇజ్రాయెల్ దాడుల్లో హతం కావడం హమాస్‌కు తీరనిలోటుగా పరిణమించింది. ఐడీఎఫ్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ హమాస్ ఉపయోగించే ఆయుధాల తయారీ ప్రదేశాలు, కీలక ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంది.ఇజ్రాయెల్ వైమానిక దళం (ఐఎఎఫ్)గాజాలోని సైనిక స్థావరాలు, సెల్ సైట్‌లతో సహా దాదాపు 75 లక్ష్యాలను విజయవంతంగా ఢీకొట్టిందని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఎన్నికల్లో ఇషిబాకు ఎదురుదెబ్బ?

జరిగిన ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగులుతుందని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. పార్లమెంట్ ఎగువసభలోని 248 సీట్లకు గాను ఆదివారం సగం సీట్లకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే ఎగువసభలో అధికార పక్షానికి 75 సీట్లుండగా తాజా ఎన్నికల్లో మరో 50 సీట్లు నెగ్గాల్సి ఉంది. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఇషిబాకు 32 నుంచి 51 వరకు సీట్లు మాత్రమే దక్కవచ్చని చెబుతున్నాయి. ఎగువ సభలో మెజారిటీ లేకుంటే ఇషిబా సర్కారుకు ప్రస్తుతానికి ఎలాంటి ముప్పు ఉండదు.కానీ, ఈ ప్రభావం దేశాన్ని రాజకీయ అస్థిరతకు గురి చేసే అవకాశాలున్నాయంటున్నారు. సంకీర్ణ పక్షాలు ఇషిబాను గద్దె దిగాలని కోరవచ్చు. ఈ పరిస్థితుల్లో ఇషిబా కొత్త భాగస్వామ్యపార్టీని వెతుక్కోవాల్సిన అవసరం ఏర్పడుతుంది.

### హిందువులు నిధుల కోసం యాచించాల్సిన దుస్థితి ఎందుకు?

ఆదాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఆలయాలు మరియు బోనాలు వంటి పండుగల కోసం నిధుల కోసం ప్రతి సంవత్సరం యాచించాల్సిన దుస్థితి ఎందుకని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే, హిందూ పండుగలు మరియు ఆలయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించి, హిందువులు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హిందూ ఉత్సవాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో భాగ్యలక్ష్మి ఆలయం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, బండి సంజయ్, గతంలో భయోత్పాతం మరియు జిహాదీ గ్యాంగ్‌ల కారణంగా ఓల్డ్ సిటీ నుంచి వలస వెళ్లిన హిందువులు ఇప్పుడు భయం లేకుండా తిరిగి రావాలని పిలుపునిచ్చారు. "ఓల్డ్ సిటీ అందరిదీ, అందరికీ రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన అన్నారు. భాగ్యలక్ష్మి ఆలయం హిందూ పునరుజ్జీవనానికి చిహ్నంగా నిలిచిందని, ఇప్పుడు ఆ ప్రాంతంలో సానుకూల మార్పు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## కల్లు కాంపౌండ్ బంద్ చేసి చూడు..వేటాడుతాం!

ఈ మేరకు ఆయన సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కల్లు కాంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయని అన్నారు. ఉప్పల్‌లో తాటి చెట్లు కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోందని ఆరోపించారు. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్నీ ఒకరిద్దరు చేతుల్లో నడుస్తున్నాయని అన్నారు. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారని అన్నారు.ఎన్టీఆర్ మద్య నిషేధం సమయంలోను కల్లును నిషేధించలేదని గుర్తుకు చేశారు. కల్లు, నీరాకు ఔషధ గుణాలు ఉంటాయని, నీరాను ప్రైవేట్ వాళ్లకు అప్పగించారని మండిపడ్డారు. కల్తీ పాలు అరికట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు రూ.10 నుంచి రూ. 15 లక్షలు ఇస్తున్నారని, దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. కల్లు కాంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి.. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం అని వార్నింగ్ ఇచ్చారు.మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తామన్నారు. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతామని హెచ్చరించారు. కల్లు కాంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటుందన్నారు. మేము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి కల్లు కాంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వైసీపీని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోంది: వైవీ సుబ్బారెడ్డి

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ కీలక నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయని ఆయన మండిపడ్డారు. లేని లిక్కర్ కేసును బనాయించి వైసీపీని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈరోజు నుంచి పార్లమెంటు సమావేశాలు ఉన్నప్పటికీ... తమ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని... ఇది చాలా దారుణమని సుబ్బారెడ్డి విమర్శించారు. వైసీపీ హయాంలో ఎక్సైజ్ పాలసీపై చర్చకు తాము సిద్ధమని... అదేవిధంగా 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీపై కూడా చర్చించాలని డిమాండ్ చేశారు.

## ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదు

వైసీపీ నేత రమేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వంతో పాటు తమపై ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని ఆయన మండిపడ్డారు. సోషల్ మీడియాలోనూ ఇష్టమొచ్చిన పోస్టులు పెట్టినా ఊరేకోమని హెచ్చరించారు. రమేశ్ రెడ్డి బెదిరింపులకు తాము భయపడమని చెప్పారు. రమేశ్ రెడ్డి గతంలో టీడీపీలో పని చేశారని, ఆ తర్వాత వైసీపీలోకి వెళ్లారని మంత్రి పేర్కొన్నారు. రమేశ్ రెడ్డి ఇలాగే వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.వైకాపా అధికార ప్రతినిధి రమేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెడితే ఊరుకోమని హెచ్చరించారు.రమేశ్‌రెడ్డి లాంటి వ్యక్తులకు భయపడనని పేర్కొన్నారు.

## బీజేపీ దానిని ఆపకుంటే
## మా ప్రతిఘటనను ఢిల్లీకి వినిపిస్తాం: మమతా బెనర్జీ

బెంగాల్ ప్రజలను, వారి భాషను బీజేపీ తక్కువ చేసి చూస్తోందని, ఈ పద్ధతిని ఆపకుంటే తమ ప్రతిఘటన ఢిల్లీకి వినిపిస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. తృణమూల్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆమె ప్రసంగిస్తూ, పశ్చిమ బెంగాల్‌పై బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు, మహిళలు ఎందుకు వేధింపులకు గురవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు.బెంగాల్‌లో అధికార మార్పిడి జరిగితే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారని, కానీ 11 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. బెంగాల్ భాషపై బీజేపీ చూపుతున్న వివక్షకు నిరసనగా ఈ నెల 27 నుంచి భాషా ఉద్యమం చేపట్టబోతున్నట్లు ఆమె ప్రకటించారు.

## బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో 19కి పెరిగిన మృతుల సంఖ్య.

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.కూలిపోయిన విమానం ఎఫ్-7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె-7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్. బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్-7బీజీఐ విమానం సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది.టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది.

# జాతీయ భాషపై చర్చ వేళ.. మా రాష్ట్రం అందరినీ ఆహ్వానిస్తోంది

ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది. 'హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్‌తో పాటు తెలంగాణ రైజింగ్ -2047 లోగో, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదల అయింది.

భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్న వేళ..

పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, సెటిల్ అవ్వడానికి, ట్రావెల్ చేయడానికి హైదరాబాద్‌కి రావొచ్చని పోస్టర్‌లో అర్థమవుతుంది. అలాగే 'మీరు ఏ భాష మాట్లాడినా, ఏ దుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా.. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది' అని పేర్కొన్నారు. ఈ పోస్టర్ వైరల్ అవ్వడంతో అంకిత్ కుమార్ అవస్థి అనే యూజర్ ఎక్స్ వేదికగా ఫొటోను షేర్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ ఎంతో ఉత్తేజకరమైందని పేర్కొన్నారు.

వరల్డ్ వైడ్‌గా స్వాగతం పలుకుతున్నాం..

లేబర్, ట్యాలెంట్ అనేది భాషపై ఆధారపడి ఉండని, ఆర్థిక అభివృద్ధే అవసరమని సీఎం రేవంత్ అర్థం చేసుకున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు. మొదట అంకిత్ కుమార్ అవస్థి యూజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, హైదరాబాద్ ఎల్లప్పుడూ దేశమే కాదు ప్రపంచంలోని ప్రతి ప్రాంతం నుంచి వచ్చిన ప్రజలందరినీ స్వాగతించడానికి సిద్ధంగా ఉందని సీఎం పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్‌పై నెటిజన్లు ప్రశంసించారు.తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును కేంద్రం వద్ద ఆమోదింపచేసుకోవాలనే పట్టుదలతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 24న ఢిల్లీకి వెళ్లనున్నారు.పార్లమెంట్ వర్షాకాలం సమావేశాలు జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటించబోతున్నట్లు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన మల్లు రవి ఉదయం ఢిల్లీకి రానున్న సీఎం, డిప్యూటీ సీఎంలు తొలుత కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో సమావేశం అవుతారని అదే రోజు సాయంత్రం ఏఐసీసీ జాతీయ కార్యాలయం ఇందిరాభవన్ లో కాంగ్రెస్ ఎంపీలకు రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేలో అవలంభించిన విధానాలు, బీసీలకు 42 శాతం శాతం రిజర్వేషన్ల అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఎంపీలను రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించనున్నట్లు వివరించారు.

ప్రధాని వద్దకు సీఎం?:

కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల విషయంలో రేవంత్ రెడ్డి ప్రధానిని కలవబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి నరేంద్ర మోడీ వద్దకు వెళ్లి బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని కోరాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 24వ తేదీన ఢిల్లీ వెళ్లనున్న సీఎం అక్కడే రెండు మూడు రోజులు ఉండనున్నట్లు టాక్ వినిపిస్తోంది. దయాలసిస్ పేషెంట్లకి రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. నూతనంగా 681 మంది దయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వంచేయూత పెన్షన్లని మంజూరు చేయనుంది. ఈ మేరకు పెన్షన్ మంజూరు ఫైల్‌పై మంత్రి సీతక్క సంతకం చేశారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాకముందు 4011 మంది దయాలసిస్ పేషెంట్లకు సామాజిక పెన్షన్లని గత ప్రభుత్వం ఇచ్చింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4029 మంది దయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లని మంజూరు చేసింది రేవంత్ ప్రభుత్వం.తాజాగా మరో 681 మంది దయాలసిస్ పేషెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసింది. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న దయాలసిస్ పేషంట్లను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వం గుర్తిస్తుంది. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ గుర్తించిన 681 మంది దయాలసిస్ పేషెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేసిన తర్వాత పెన్షన్లను సెర్ప్ మంజూరు చేసింది. 681 మంది దయాలసిస్ పేషెంట్లలో.. అత్యధికంగా హైదరాబాద్‌లో 629 మంది చికిత్స పొందుతున్నారు. మిగిలిన అన్ని జిల్లాల్లో కలిపి 52 మంది పేషెంట్లు చికిత్స పొందుతున్నారు. వీరు పూర్తిస్థాయిలో పనిచేసుకోలేకపోవడంతో వారి ఆరోగ్య, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసింది. వచ్చే నెల నుంచి కొత్త పింఛన్‌దారులు పెన్షన్ అందుకోనున్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టం

సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది.రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. జార్జియాలో జరుగుతున్న ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో భారత మహిళా గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సెమీ ఫైనల్‌కు చేరుకుంది.వరల్డ్ కప్‌లో సెమీస్ లో అడుగుపెట్టిన తొలి ఇండియన్‌గా ఆమె ఘనగ సాధించింది. ఈ మేరకు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి పై భారత్ లోని ప్రముఖులు, రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ నేపథ్యంలో ఏపీసీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కోనేరు హంపి అంతర్జాతీయ వేదికపై మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు. ఫిడే వరల్డ్ కప్ సెమీ ఫైనల్స్‌కు చేరిన తొలి భారత మహిళగా ఆమె అరుదైన రికార్డు సాధించారని సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ తరుణంలో "హంపి సాధించిన విజయం పట్ల గర్వంగా ఉంది. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు. భారతీయ చెస్‌కు గర్వకారణం. దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం. టైటిల్‌ను ఇంటికి తీసుకురావాలని" సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా కోరారు.అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు పాల్గొన్నారు.2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్ ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు సమ్మిట్ జరిగింది.అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో పాల్గొన్న 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన సమ్మిట్‌లో పాల్గొన్న గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈవోలు, సీఓఓలు, ఎండీలు హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా డిక్లరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా డిక్లరేషన్ ఉంది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే డిక్లరేషన్ ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు, 2029 కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గించేలా పరిశోధనలు, కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయనున్నారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా దీన్ని తీర్చిదిద్దాలని.. ఆవిష్కరణలు, పరిశోధనల కోసం రూ.500 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ దిశగా కృషి చేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించాలని డిక్లరేషన్‌లో ప్రకటించారు.భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ చెస్ ప్రపంచంలో చరిత్ర సృష్టించారు. ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా ఆమె నిలిచారు. ఈ ఘనత సాధించిన హంపీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు."మన తెలుగు కుమార్తె ప్రపంచ వేదికపై కాంతులు విరజిమ్ముతోంది. గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ఫిడే వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా నిలిచినందుకు అభినందనలు. నీ ఘనత దేశవ్యాప్తంగా మమ్మల్ని గర్వించేలా చేస్తోంది. ఈ విజయం అసంఖ్యాకంగా ఇతరులకు స్ఫూర్తినిస్తోంది. చెస్ బోర్డుపై నీవు మరిన్ని ప్రభావవంతంగా రాణించాలని కోరుకుంటున్నాం అమ్మా!"... అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు"భారత చెస్‌కు చారిత్రక మైలురాయి! గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా నిలిచినందుకు హృదయపూర్వక అభినందనలు! ఐఎం యుక్సిన్ సాంగ్‌పై ఆమె ప్రదర్శించిన అద్భుతమైన కౌంటర్ అటాకింగ్ ఆటతీరు ఆమె ఓర్పు, నైపుణ్యం, వ్యూహాత్మక పటిమను చాటింది. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, భారత చెస్‌కు గర్వకారణం మరియు దేశవ్యాప్తంగా యువ ఆటగాళ్లకు స్ఫూర్తి ప్రదాత. సెమీఫైనల్స్‌లో ఆమె మరింత రాణించి, టైటిల్‌ను సొంతం చేసుకోవాలని శుభాకాంక్షలు!"... అంటూ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆగమైందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వ్యాఖ్యానించారు. ప్రజ్ఞాపూర్ ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొని హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలో 31 జిల్లా పరిషత్ లు ఉంటే 16, 18 పరిషత్ లు బీఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకోబోతున్నదని అన్నారు.సిద్దిపేట జిల్లాలో 26 మండలాలు ఉంటే, మెజార్టీ మండలాల్లో గెలవాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి ఒక కుటుంబం లాగా పని చేయాలని సూచించారు. ఆత్మ విశ్వాసం ఉండాలి కానీ, అతి విశ్వాసం ఉండకూడదన్నారు. ఎట్లుండె తెలంగాణ ఎట్ల అయ్యింది అనేది ప్రజలకు అర్థం అయ్యేటట్లు చెప్పాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# 'అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీని అణచి వేయలేరు'

అలాంటి వారికి ప్రమోషన్లు ఇస్తున్నారని అంబటి మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పిచ్చి చేష్టలను చూసి జనం విస్తుపోతున్నారని అంబటి ధ్వజమెత్తారు. గుంటూరు నుంచి మాట్లాడిన అంబటి.. సీఎం చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబును మించి క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్న పొలిటీషియన్ రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనే ఎవరూ లేరని మండిపడ్డారు. 'తడిగుడ్డతో గొంతులు కోయగల వ్యక్తి చంద్రబాబు. రేవంత్ రెడ్డికి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్సీలను కొనాలని చూశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు. చంద్రబాబు అంతటి దివాళాకోరు రాజకీయ నాయకుడు మరెవరూ లేరు. మద్యం కేసులో ఎంతమందిని అరెస్టు చేసినా లెక్క చేయం. అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీని అణచి వేయలేరు. రాష్ట్ర అభివృద్ధి, తమకు సంక్షేమ పథకాలను అందిస్తారని ప్రజలు కూటమిని గెలిపించారు. కానీ రాజకీయ కక్షసాధింపులు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను వేధించే పని చేస్తున్నారు. చివరికి జగన్ పర్యటనలకు వెళ్తే ఆయనపై కూడా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు పేరుతో ఇష్టానుసారం కేసులు పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీని తెచ్చింది. ప్రయివేటు వ్యక్తులకు ప్రమేయం లేకుండా చేశాం. దీని వలన ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. ఈ పాలసీలో తప్పులేదని కేంద్ర సంస్థ సీసీఐ కూడా చెప్పింది. కానీ ఆ సీసీఐని తీర్పును కూడా కాదని అక్రమ కేసులు పెడుతున్నారు. చంద్రబాబు హయాంలోనే మద్యం అక్రమాలు జరిగాయి. ఆ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నారు. స్కిల్ కేసులో అరెస్టయి జైల్లో కూడా ఉన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై చంద్రబాబుకు ఎప్పటినుంచో కక్ష ఉంది. అందుకే మిథున్‌రెడ్డి మీద కేసు పెట్టి అరెస్టు చేశారు. చంద్రబాబు, లోకేష్ చెప్పినట్టు చేయటమే సిట్ అధికారుల పనిగా ఉంది. ఎవరిని కేసులో పెట్టమని చెబితే వారిని అరెస్టు చేస్తున్నారు. ఇలాంటి చర్యల వలన వైఎస్సార్‌సీపీని ఏమీ చేయలేరు. లేని స్కాంను ఉన్నట్లు చూపుతూ పుస్తకాలు, నవలలు రాస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గంజాయి దొరుకుతోంది. వంద రోజుల్లో గంజాయి లేకుండా చేస్తామన్న హోంమంత్రి ఏం చేస్తున్నారు?, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. అవేమీ పట్టించుకోకుండా రాజకీయ వేధింపుల పనిలో ప్రభుత్వం ఉంది. చంద్రబాబు పెట్టే అక్రమ కేసులకు మేము భయపడం. అవసరమైతే కొన్నాళ్ళు జైల్లో ఉండానికైనా సిద్ధంఅసలు మద్యం కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం?, ఎల్లోమీడియా రాసిందే పోలీసులు ఛార్జిషీట్, రిమాండ్ రిపోర్టుల్లో రాస్తున్నారు. చంద్రబాబు రాజకీయ పుట్టుకే స్కాంలో నుండి పుట్టాడు.

# ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారు..
## ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలి

శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి పోలీసుస్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఏపీ లో లిక్కర్ స్కామ్ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇటీవల వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ని మద్యం కుంభకోణం కేసులో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.ఈ కేసులో అరెస్ట్ అయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ తరుణంలో మిథున్ రెడ్డి అరెస్ట్ పై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. ఆధారాలు ఉంటేనే పోలీసులు అరెస్ట్ చేస్తారని అన్నారు. ఏ ఆధారాలు లేకుండా ఎవరినీ అరెస్టు చేయరు అని ఆమె తెలిపారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలి. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని హోం మంత్రి అనిత తేల్చి చెప్పారు. కోర్టుకు సరైన ఆధారాలు ఇవ్వకుంటే రిమాండ్ కు ఇవ్వరు కదా అని పేర్కొన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆధారాల్లేకుండా పోలీసులు ఎవరినీ అరెస్టు చేయరని, ఆధారాలు ఉంటే ఎవరినీ వదిలిపెట్టరని స్పష్టం చేశారు. న్యాయస్థానానికి తగిన ఆధారాలు చూపించాం కాబట్టే మిథున్ రెడ్డిని కోర్టు రిమాండ్ కు పంపించిందని చెప్పారు. ఈ మేరకు శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత ఈ వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను అందరూ గౌరవించాలని వ్యాఖ్యానించారు.మిథున్ రెడ్డి అరెస్టుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తోసిపుచ్చారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. ఈ కేసులో ప్రొసీజర్ మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. కాగా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో మూడు సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు త్వరలో ప్రతీ జిల్లాకు ఓ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని వివరించారు. అదేవిధంగా.. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం, ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతీ పోలీసుస్టేషన్ కు రెండు డ్రోన్లు అందిస్తామని హోంమంత్రి అనిత వివరించారు.

# ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే.. జరిగే పరిణామాలకు బీజేపీదే బాధ్యత

కేటీఆర్ హెచ్చరించారు.ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు. జైపూర్‌లో జరుగుతున్న టాక్ జర్నలిజం 9వ ఎడిషన్ చర్చ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య ఆధారంగా నిర్ణయించబడే కేంద్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదని అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. తనకు ఇష్టం వచ్చిన పనులు చేస్తానని బీజేపీ అనుకుంటే ఆ తర్వాత జరిగే పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఇండియాలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదన్నారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ ఇది మొదటిసారి కాదని.. ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో భారత ఎన్నికల కమిషన్ ఏంచేస్తుందని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం, ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలు సృష్టించడం చాలా సులభమని, ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలకు అనుగుణంగా బీహార్ పరిణామాలు ఉన్నాయన్న అనుమానం కలుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన, నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దని, ఈ దేశంలోని ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నగరాల్లో ఓటింగ్ పర్సంటేజ్ చాలా తక్కువగా ఉండడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యామిలీ ప్లానింగ్‌ను అద్భుతంగా అమలుపరిచిన కేరళ లాంటి దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామననడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.ఉత్తరప్రదేశ్ లాంటి ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంట్లో ప్రాతినిధ్యాన్ని పెంచి దక్షిణాదికి తగ్గిస్తామనడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ఎమ్మెల్యే స్థానాలను పెంచాలన్నదే తమ పార్టీ అభిప్రాయమని, ఇప్పుడున్న ఎంపీ స్థానాలను అలానే కొనసాగించాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, లక్ష్యాలకు అనుగుణంగానే పనిచేస్తున్నదని, అందుకే తాము పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. దేశానికి ఒక జాతీయభాష ఉండాల్సిన అవసరం లేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశం అద్భుతంగా పురోగమిస్తున్నదని, ఇప్పుడు అవసరం లేదని పేర్కొన్నారు. ప్రతి 250 కిలోమీటర్లకు మనదేశంలో భాషా, సంస్కృతి, ఆహారం, వేషభాషలు మారుతాయని పేర్కొన్నారు.

# శికాచి ప్రమాద కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం మెరుగైన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి





సిఐటియు డిమాండ్...

**భువనగిరి జులై 21. జూలై 21 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశం మైలారంలో గల శికాచి రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులకు ప్రభుత్వం మెరుగైన నష్టపరిహారం చెల్లించి, ఆదుకోని మృతుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గం సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాండు తో కలిసి మాట్లాడుతూ సిగాచి ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షల చొప్పున చెల్లించి, వారు పూర్తిగా కోరుకునే వరకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనునిత్యం ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ లు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శివాజీ పరిశ్రమలో రియాక్టర్ తేలినందున నేటికీ 50 మంది అమాయక, పేద కార్మికులు మరణించడం జరిగిందని చెప్పారు. 34 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన యాజమాన్యం, ప్రభుత్వం బాధ్యత వహించి బాధ్యత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మృతుల, గాయపడిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగి సోములు, సిలివేరు రమాకుమారి, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, సుబ్బురు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు....

# గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ రేణుక

ఆలయ కమిటీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్...

**శేరిలింగంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గచ్చిబౌలి, నేతాజీ నగర్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ,నల్ల పోచమ్మ బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్,శేరీ లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలోబోనాల పండుగ ఉత్సాహంగా సంతోషంగా జరుపుకున్నారన్నారు .నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ, అమ్మవారి ఆలయ అర్చకులు సందీప్ తివారి, రాజు శర్మ, ఉపాధ్యక్షులు రాయుడు,కే నరసింహ యాదవ్, రవి నాయక్, కావాటి చంద్రశేఖర్ యాదవ్, ఫోటో స్టూడియో వెంకటేష్ ముదిరాజ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సత్తెమ్మ, జయా రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, మని మేఘమాల, శారద, ప్రసాద్ యాదవ్, భేరి శ్రీనివాస్ యాదవ్, నరేష్ నాయక్, రవి నాయక్, అన్నదొర, తిరుమలేష్, దయాసాగర్, గణేష్ నాయక్, బాలరాజ్ నాయక్, కార్పెంటర్ ప్రసాద్ చారి, విట్టల్ నాయక్, రాజు నాయక్, డీజే భవన్, రాజు, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్ బ్యాండ్ మేళం రాజు బృందం, పెద్ద ఎత్తున కాలనీవాసులందరూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచెమ్మ తల్లి బోనాల జాతర ఉత్సాహం పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం



కనులవిందయింది. కాలనీ మొత్తం బోనాల ఊరేగింపులో ఆ అమ్మవార్ల భక్తిలో తరించిపోయింది.కరీంనగర్ కొండా రవి యాదవ్ బృందం ఒగ్గు కళాకారుల పోతురాజుల కోలాహటాలు డప్పు చప్పుళ్లు డీజే ద్వారా కాలనీ నిండుగా అమ్మవార్ల పాటలతో ధూమ్ ధామ్ గా ఉర్రూతలూగించే డాన్స్ లతో కాలనీవాసులు ఆనందంతో సంతోషంతో కేరింతలు కొడుతూ పండుగ జరుపుకున్నారు. అమ్మవారికి మేక పోతుల బలీ, కోడిపుంజులతో బలి ప్రసాద రూపంలో తెలంగాణ సాంస్కృతి తరతరాలుగా వస్తున్న అమ్మవార్ల బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనంద్ దాయకమన్నారు. ఈ కార్యక్రమానికి లోకల్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, బిజెపి పార్టీ బంజారా మోర్చా అధ్యక్షులు హనుమంత నాయక్,ప్రజా ప్రతినిధులు హాజరై పూజ చేసి



అమ్మవారికి బోనం సమర్పించారు. శేరి లింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి పూజలు చేశారు. హైటెక్ సిటీ మాదాపూర్ కార్పొరేటర్లు పూజితగారు, జగదీశ్వర్ గౌడ్,దంపతులు అమ్మవారి సేవలో పాల్గొని పూజలు చేసి బోనం సమర్పించారు. ఆహ్వానితులు పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ముఖ్యంగా శేరిలింగంపల్లి ప్రాంతం నుండి అనేకమంది అభిమానులు మహిళలు పెద్దలు,యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ఘనంగా పూజలు చేయడం గొప్ప విశేషం. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోప్రైటర్ కుషన్ రెడ్డి, మౌలానా, వేలు, పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు. మహిళలు భార్య సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# స్థానిక సంస్థలలో లబ్ధి పొందేందుకే బీసీ అవతారం ఎత్తిన ప్రభుత్వం





మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ఆరోపణ...

**ఆలేరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం బీసీ నినాదని నెత్తిన పెట్టుకుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. సోమవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగేందర్ గౌడ్, పల్లె రవికుమార్ గౌడ్, గట్టు రామచంద్రరావు, కిషోర్ గౌడ్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ బీసీలను అన్ని రకాలుగా మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బీసీల పట్ల వివక్షత చూపుతున్నారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రావడం లేదా అని నిలదీశారు. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి, ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు అని ప్రజలను నమ్మించేందుకు కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బీసీలకు 23% రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగా బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల పట్ల ఎప్పుడు సానుకూలంగా లేదని ఆరోపించారు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి ఎన్నికలకు వెళ్తే, నామినేషన్ లో తర్వాత కోర్టు తీర్పుతో ఎన్నికలు ఆగిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు అమలు కాలేదని అన్నారు. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి, బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇష్టం లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం లో పర్యటన సందర్భంగా గౌడ్ అన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని ప్రభుత్వం కొట్టించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తుంగలో తొక్కారని అన్నారు. శ్రీకాంత్ పై జరిగిన దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.....

# ప్రజా ఉద్యమాల ద్వారానే అమరవీరుల కళలను నిజం చేద్దాం

**ఆలేరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పాటుపడుతూ ప్రజా ఉద్యమాలను నిర్మించిన, అమరవీరుల ఆశయాలను సాధించేందుకు ప్రజా ఉద్యమాలను నిర్మించి, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించి, సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ఎలుగల బాలయ్య, వడ్డేమాన్ శ్రీనివాస్ లా వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలయ్య, శ్రీనివాస్ లు తమ యావత్ జీవితాన్ని ప్రజా పోరాటాలకు అంకితం చేసి, అనేక ప్రజా ఉద్యమాలను నిస్వార్థంగా నడిపిన పోరాట యోధులు అని కొనియాడారు. ప్రతిక్షణం కార్మికులు,, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి ప్రజా పోరాటాలను విజయవంతం చేయడంలో వారు చూపిన తెగువ




నేటికి ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటుందని గుర్తు చేశారు. నేటి తరంలో స్వార్థ, లాభక్ష మితిమీరుతున్నప్పటికీ సమాజంలోని చెడును తమ దరికి చేరనీయకుండా పార్టీ చూపించిన మార్గంలో నడుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారని చెప్పారు. శ్రామిక వర్గం కోసం, కార్మికుల కోసం, సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేసిన బాలయ్య, శ్రీనివాస్ లు ఆలేరు పట్టణంలోని భారత్ నగర్, బీసీ కాలనీ, బీరప్ప గుడి సమీపంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి, పోరాటాలను నడిపించాలని తెలిపారు. ఆలేర్ పట్టణంలో అనేక మందికి పేదలకు నివాస స్థలాలు ఇప్పించేందుకు సిపిఎం పార్టీ చేసిన పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. ఆలయ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు బాలయ్య, శ్రీనివాస్ ల ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, సమ సమాజా నిర్మాణం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేశం, చెన్న రాజేష్, కాసుల నరేష్, వడ్డేమాన్ విప్లవ్, మద్దెల కుమార్, యాసారపు ప్రసాద్, చెక్క పరుశరాములు, ఎండి ఖలీల్, మోరిగాడి అశోక్, అంజయ్య, ఘనగాని రాజు, గ్యార భాస్కర్, కొరుటూరి ఉపేందర్, బర్ల సిద్ధులు, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు....

# బట్వాన్పల్లిలో కాటన్ సర్చ్

**బెల్లంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):**



మంచిర్యాల జిల్లా బట్వాన్పల్లి గ్రామంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తో కలిసి సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా 31 టూ వీలర్స్,3 ఆటోలు,15 లీటర్లు ఐడి లిక్కర్స్ (గుడుంబా) నాయిని లచయ్య అలాగే దాలియా మాలోతు అను వారి వద్ద నుండీ సీజ్ చేయడం జరిగింది.అలాగే 200 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రూరల్ సీఐ అనూక్ మాట్లాడుతూ... గుడు%శీ%బను ఎవరూ తయారు చేయవద్దు,తాగ రాదు,దానివల్ల వ్యక్తుల ఆరోగ్యం నాశనం అవుతుందని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు దిగజగడం జరుగుతోంది,పిల్లలు చదువు కోకుండా సమాజంలో పనికిరాని వారు అవుతారన్నారు.అలాగే గంజాయిని ఎవరూ సేవించడం చేయవద్దు, అమ్మకుండా,ట్రాన్స్పోర్ట్ చేయవద్దు, దానివల్ల మనిషి ఏమి చేయాలని అన్న చేయకుండా ఉంటాడు,ముఖ్యంగా యువత ఈ యొక్క మత్తు పదార్థాలు బానిస అవడం జరుగుతుంది,తల్లి దండ్రుల వల్ల కొడుకుల యొక్క రోజు వారిగా గమనించిన వారిని చెడు అలవాట్లు దూరంగా ఉండేలా చూడాలని అని కోరడం జరిగింది.ఏద్కెనా సమస్య ఉంటే డైల్ 100 ను ఉపయోగించి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని,ఎవరూ సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని,అలాగే వాహనాలకు అన్ని డాక్యుమెంట్స్ ఉండేలా చూసుకోవాలని మైనర్ డ్రైవింగ్ చేయవద్దు,సైబర్ నేరాల గురించి,మూడ నమ్మకల గురించి వివరించారు.ఈ కార్యక్రమలో తాళ్లగూర్జల ఎస్ఐ రమేష్ కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్,భీమిని ఎస్ఐ విజయ్,బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ఐ రాకేష్ అలాగే సర్కిల్ సిబ్బంది ఏఎస్ఐ లు, హెచ్ సి లు,కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు...

# సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా ప్రతినిది జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండల సర్దన గ్రామం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా



తీశారు.ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలుతదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మెదక్ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూర గొంటున్నారని చెప్పారు.ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలనిచెప్పారు. , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఆటో పార్కింగ్ స్థల చదును కోసం సహకరించిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు

**ఆలేరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మండలంలోని టంగుటూరు ఆటో డ్రైవర్లు పార్కింగ్ చేసే స్థలంలో వర్షం నీరు చేరి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న టంగుటూరు తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు జూకంటి అనురాధ అనిల్ పార్కింగ్ స్థలంలో మొరం పోయించి





ఆటో కార్మికుల సమస్యలను తీర్చారు. పార్కింగ్ స్థలంలో చెట్లను నాటి ప్రకృతి ప్రేమికులుగా ఆటో కార్మికులు సిద్ధులును ఎంపీటీసీ సభ్యురాలు తో పాటు ఆటో కార్మికులు సన్మానించారు....

## నారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... రేపు నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరు చేయించి నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మంత్రి దామోదర రాజనర్సింహ వస్తున్నారని ఆయన రావడమే కాదు నియోజకవర్గానికి ఆ మండల కేంద్రానికి ఎన్ని నిధులు తెస్తున్నారు సమాధానం చెప్పాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ విజయ్,నాయకులు యాదవరావు పాటిల్, లక్ష్మణ్ నాయక్,సంతోష్ కురుమ,చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, నర్సాగౌడ్, రమేష్, విఠల్,రాములు తదితరులు ఉన్నారు.

## సోషల్ మీడియా పోస్టులకు ఇకపై శిక్షలు ఉండవు



Most Immediate
Supreme Court matter

No. 21021/46/2016-IS-II/M
Government of India
Ministry of Home Affairs

To,

1. Chief Secretaries of States/ Administrators of UTs,
2. DGPs of all States / UTs

Subject: Regarding implementation of Hon'ble Supreme Court Order dated 24.03.2015 on striking down of section 66A of the Information Technology Act, 2000.

The undersigned is directed to refer to the judgment of the Hon'ble Supreme Court given in the matter of Shreya Singhal Vs. Union of India on 24.03.2015, whereby Section 66A of the Information Technology Act, 2000 was struck down, becoming null and void with effect from the date of order i.e. 24.03.2015 and hence no action could be taken under this section. In this connection, all States & UTs were advised vide MeitY DO letter no.4(13)/2012-CLFE/Vol.II dated 11.01.2019 and MHA letter No. 21021/46/2016/IS-II-M dated 14.01.2019 and 01.04.2019, to sensitise the police department / local police authorities in your State / UT for strict compliance of the Hon'ble Supreme Court order dated 24.03.3015 and withdrawal of the all such cases, if any, which were booked under the section 66A of the IT Act,2000 in your State / UT.

2. It has been brought to our notice through an application in Hon'ble Supreme Court that FIRs are still being lodged by some police authorities under the struck down provision of Section 66A of IT, Act, 2000. Hon'ble Supreme Court has taken a very serious view in the matter.

3. It is therefore, requested to direct all the police stations not to register cases under the repealed Section 66A of the Information Technology Act,2000 and sensitise the law enforcement agencies for the compliance of the order issued by the Hon'ble Supreme Court on 24.03.2015. If any case has been booked in your State under section 66A of the IT Act, 2000, it should immediately be withdrawn.

(Shailendra Vikram Singh)
Deputy Secretary (CIS)
North Block, New Delhi

**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** సోషల్ మీడియా పోస్టులపై ఇప్పటి వరకు నమోదైన ఎఫ్ఐఆర్లు రద్దు చేయాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ సూచన. సోషల్ మీడియా పోస్టుల మీద ఇకపై కేసులు నమోదు చేయొద్దని ఆదేశం.ఆ పోస్టుల ఆధారంగా శిక్షలు కూడా వేయొద్దన్న కేంద్రం. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కామారెడ్డి మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కామారెడ్డి పట్టణ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గడ్డం ప్రియా మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం కోరినట్లు మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ తెలిపారు,కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## తారనగర్ లో ఫలహారం బండి ఊరేగింపు... కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,





**శేరిలింగంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆశీర్వదించారు. సోమవారం ఆషాడ మాస%శీ% సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆలయం నుండి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికే పూడి గాంధీ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలతో పురవీధుల గుండా ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు

## విద్యార్థులను పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి







**నారాయణఖేడ్ ప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నాగల్ గిద్ద మండల పరిధిలోని మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే విద్యార్థులతో పాఠశాల యొక్క ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు ఏంటని వారిని అడిగి తెలుసుకున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలో పలుచోట్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ మరియు వైరల్ ఫీవర్ వచ్చిన పట్టించుకునే పాపాన పోలేరు అని విమర్శించారు. అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు ఎమ్మెల్యే గ సూచించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేష్ సెట్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మాల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, శ్రీధర్ పటేల్, లక్ష్మణ్ నాయక్, చింటూ నరేష్, సంతోష్ కురుమ, రాములు,ఆసుపత్రి వైద్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

### పలు ఆలయాలలో పూజలు
## చేసిన జిల్లా అదనపు న్యాయవాది




**ఆలేరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల ప్రాచీన ఆలయాలు అయిన శ్రీ చండిక సోమేశ్వర స్వామి, లక్ష్మి వీరనారాయణ స్వామి, సి శ్వేతాంబర్ జైన్ మందిర్ లలో సోమవారం నాడు జిల్లా అదనపు న్యాయమూర్తి ముక్తిదా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల పూజారులు ప్రత్యేక పూజలు చేసి, స్వామి వార్ల ఆశీర్వచనం అందజేశారు....

## చికెన్ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన గొంగిడి




**యాదగిరిగుట్ట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన చికెన్ విక్రయ కేంద్రాన్ని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం శక్తితో యువత అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రేపాక స్వామి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చిన శ్రీష్ణ స్వామి, సీసా శేఖర్, కానుగు రాజు, అనిల్, ఎడపల్లి స్వామి, చిన్నం మల్లయ్య, రేపాక నవీన్, మైల పోషలు, ఎడపల్లి రఘువరన్, సన చికెన్ విక్రయ కేంద్ర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసంలో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి జన్మదినం సందర్భంగా ఆయురారోగ్యాలు గా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పసలపూడి సొసైటీ చైర్మన్ గా సత్తి వెంకట కృష్ణారెడ్డి(ఎస్వీ)ప్రమాణ స్వీకారం.





**రాయవరం, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాయవరం మండల పరిధిలోని పసలపూడి గ్రామంలో ఉన్న శ్రీ చింతా నర్సిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగినది. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా త్రిసభ్య కమిటీ చైర్మన్ గా సత్తి వెంకట కృష్ణారెడ్డి(ఎస్వీ),సభ్యులుగా అనుసూరి శ్రీనివాసరావు, బుంగ పెద్ద ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కమిటీ సభ్యులు సంఘాభివృద్ధికి కృషి చేస్తు,నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటు వారికి సేవలు చెయ్యాలని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటు అన్నదాతకు అండగా ఉంటుదని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్వీ మాట్లాడుతూ రైతులకు సంఘం ద్వారా అన్ని రకాల సేవలు అందించడానికి కృషి చేస్తామని,నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు కి ధన్యవాదములు తెలియజేసారు.అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు ని పసలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,సొసైటీ త్రిమేన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్రి వెంకట కృష్ణారెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి,మల్లిడి సూరెడ్డి, నల్లమిల్లి వెంకన్నబాబు,నల్లమిల్లి సతీష్ రెడ్డి,మల్లిడి అమర్నాథ్ రెడ్డి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, అనుసూరి గోవిందరాజులు,సత్తి రాజారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రా ఎలక్ట్రికల్ టీం కెప్టెన్ రామకృష్ణ కు సత్కారం.



**ఆలమూరు,జూలై 21(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ఉద్యోగుల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైన ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ అడబాల రామకృష్ణను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. రామకృష్ణ ఇంటి వద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చొప్పెల్ల సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్),చెముడులంక మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం తదితరులు మాట్లాడుతూ చెముడులంక గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే విధంగా రామకృష్ణ క్రికెట్‌లో రాణించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరింతగా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడబాల ఆదినారాయణ, కూటమి నాయకులు రాకుర్తి వెంకటేశ్వరరావు,అడబాల సత్యనారాయణ, దూలం వెంకటేశ్వరరావు, అడబాల వీర్రాజు,కొత్తపల్లి రాంబాబు, గుండుమళ్ల రాంబాబు, పామర్తి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ అండర్ కంట్రోల్ టెస్టింగ్ సర్వీస్ సెంటర్ నందు అధిక ఫీజులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి....డివైఎఫ్ఐ



**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది..అనంతరం నాయకులు సద్దాం హుస్సేన్, వెంకటేష్ మాట్లాడుతూ పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ జారీ చేయడానికి ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా అధిక ఫీజులు తో పొల్యూషన్ సర్టిఫికెట్ జారీ చేస్తున్నారని కాబట్టి దీనిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారిని కోరారు.. అదేవిధంగా ఆర్ టి ఓ ఆఫీస్ అధికారులు నిర్లక్ష్యం విడనాడి ఇప్పటికైనా ప్రమాణాలు పాటించి సర్టిఫికెట్లు జారీ చేయవలసిందిగా కోరారు.. పొల్యూషన్ సర్టిఫికెట్లు ప్రైవేట్ సెంటర్లలలో కాకుండా ఆర్టీవో అధికారులు ఇవ్వాలని తెలియజేశారు...

# పదవులు అలంకరించడం అలంకార ప్రాయానికి కాదు అభివృద్ధి చేసి చూపించాలి తోట నరసింహం

### అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ నేను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న తోట నరసింహం నిన్న తోట నరసింహం విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తను చేసిన ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంటూ సంబోధించుకుంటున్నాడు తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి ఏ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చా రో తెలియజేయాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి తరపున గెలిచి తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మారడం జరిగిందని అప్పుడు నాతో పోటే ఎంపీగా తెలుగుదేశం పార్టీలో నరసింహం కొనసాగుతున్నారని ఎంపీగా నాకు ఏమాత్రం సహకారం అందివ్వలేదని జగ్గంపేట నియోజకవర్గం 350 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకం, రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు, కిర్లంపూడి సామర్లకోట రోడ్డు ఈ మూడు రోడ్లు పూర్తి చేస్తే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని కానీ అప్పటి ఎంపీగా ఉన్న తోట నరసింహం రాజుపాలెం రామవరం రోడ్డు అడిగాడు గాని దానిపై దృష్టి పెట్టక బాధ్యత లేక ఎక్కడికి పోయిందో తెలియదని అన్నారు. ఇప్పటికీ ఆ రోడ్డు పరిస్థితి ఎలా ఉందో మీ అందరికీ తెలిసిన విషయంకదా అని అన్నారు. ఆ రోడ్లో రామవరం లో పెద్ద పెద్ద గుంతలు ఉంటే వాటిని గ్రావెల్ బూడిదతో పోర్చుటం జరిగిందని నువ్వు రోజు ఆ రోడ్డు మీద వస్తున్నావ్ ఒక్కసారైనా దృష్టి పెట్టావని అడిగారు. మోడల్ డిగ్రీ కాలేజ్ తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాం ఎక్కడో జగ్గంపేటకు ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న అటవీ ప్రాంతం జటాత్రి కొండపై 25 సెంట్లు శంకుస్థాపన చేసి విద్యార్థులు విద్యార్థునులు వెళ్లడానికి అవకాశం లేని ప్రాంతం కావడంతో అప్పటి జగ్గంపేట వైస్ ప్రెసిడెంట్ కోర్టుకు వెళ్లి దాన్ని నిలుపుదల చేయటంతో మళ్లీ జగ్గంపేట నడిబొడ్డులో సర్వాంగ సుందరంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంకుస్థాపన చేయటమే కాకుండా ఒక సంవత్సరంలో పూర్తి చేసి మళ్లీ ఆయనతోనే ప్రారంభించడం జరిగిందని అన్నారు. మంత్రి పదవి చేసేదని గొప్పగా చెప్పుకుంటున్నాడు ఆ శాఖకు సంబంధించిన రిజిస్టర్ కార్యాలయం కూడా నిర్మించలేని స్థితిలో ఆయన మంత్రి పదవి వెలగబెట్టా అన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి 63 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించి తాళ్లూరు, రాజపూడి, య ర్రంపాలెం, బొర్రంపాలెం లిఫ్ట్ లను ఏర్పాటు చేసుకున్నామని తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రైతు పక్షపాతిగా నిధులు కేటాయించారని దీంట్లో నీ పనోడితనం ఏమీ లేదని ఎమ్మెల్యే అన్నారు. మల్లవరం ఎత్తిపోతల పథకానికి 130 కోట్ల కేటాయించి 20 శాతం పనులు పూర్తి చేస్తే దానిని జగన్ రెడ్డి పక్కన పెట్టినప్పుడు నువ్వు గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు ఇన్చార్జిగా పని చేశావు అప్పుడు జగన్మోహన్ రెడ్డి ని అడిగి మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఎందుకు అనిపించలేదు నీకు అని ప్రశ్నించారు. అప్పటి ఎమ్మెల్యే చేతగాని వాడిగా ఉన్నాడు కాబట్టే నిన్ను ఇన్చార్జి చేశారని చెప్పుకున్నావు కదా మరి నీకు ఆ ఎత్తిపోతల పథకం కనపడలేదా అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను శాసనసభ్యులు అయిన తర్వాత అభివృద్ధి సంక్షేమం మీద దృష్టి పెట్టానని నియోజకవర్గం లోని నాలుగు మండలాల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకున్నానని వాటి దస్త్రాలను విలేకరులకు చూపించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కత్తిపూడి కాకినాడ, సామర్లకోట, గోకవరం ప్రత్తిపాడు సామర్లకోట, ఇలా నియోజవర్గంలోని నేషనల్ హైవే కన్వర్టివిటీ లను కలుపుతూ ఒక రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి కేంద్రమంత్రి ఘట్కారి గారిని కలవడం జరిగిందని దానికి సంబంధించిన వివరాలను కూడా విలేకరులకు చూపించారు. అక్టోబర్ నుండి ఈ ప్రాజెక్టు కూడా మొదలవుతుందని అన్నారు. వీటన్నిటి పైన బహిరంగ చర్చకు నువ్వు సిద్ధమా అంటూ ఆయన పలు ప్రశ్నలు అందించారు. ప్రజా క్షేత్రం ఉంటూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం చేయటమే లక్ష్యంగా పనిచేయాలని పదవులను అలంకారప్రాయంగా అలంకరించి నేను ఇన్ని పదవులు అనుభవించాలని చెప్పుకోవడం తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి మేలు జరిగిందో తెలియజేయాలని జ్యోతుల నెహ్రూ అభివృద్ధి చేయటానికే పార్టీలు మారిన పదవులు అలంకరించిన ప్రజల కోసమే పని చేస్తానని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా జ్యోతుల నెహ్రూ ఎప్పుడో కొనసాగుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జనసేన నాయకులు ఉలిసి ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పాలనానుభవంతో రాష్ట్రాభివృద్ధి

- నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు
- ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు
- కావలి రూరల్ మండలం చలంచర్లలో ఇంటింటి ప్రచారం
- హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి
- 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు




**కావలి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని కావలి మండలం, చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిగారితో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి..సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి .. ప్రజలకు పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, రాం ప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఇంటింటికి తెలుగుదేశం లక్ష్యం



**రాపూర్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఓ వైపు అస్తవ్యస్తంగా వున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకుంటూ.. మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటూ సుపరిపాలన అందివ్వడం సిఎం చంద్రబాబు నాయుడు కి మాత్రమే సాధ్యమనన్నారు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెన్ను అశోక్ కుమార్ రెడ్డి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాపూరు మండలంలోని ఎంవిపురం పంచాయితీకి విచ్చేసిన చెన్ను అశోక్ కుమార్ రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు ఇంటింటికెళ్లిన చెన్ను అశోక్ కుమార్ రెడ్డి కి ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు... విద్యాశాఖ మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పురోగతి సాధిస్తుందన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వయో వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 1 వ తేది ఆదివారం వస్తే ఒకరోజు ముందే పెన్షన్ పంపిణి చేస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో మునగాల రమేష్, హరినాథ్ , సి%శీ%కర్ల రామయ్య, మనుబోలు హరియ్య, అంకయ్య , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జగ్గంపేట మండలం రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంది... మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలంలో రామవరం, కాండ్రేగుల, మల్లి శాల గ్రామాలలో యూరియా అందుబాటులో లేదు మిగతా అన్ని గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం ప్రకటనలో తెలియజేశారు. రెండు మూడు రోజుల్లో ఆ మూడు గ్రామాల్లో కూడా యూరియా అందుబాటులోకి వస్తుందని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని యూరియా తీసుకు వెళ్లవలసిందిగా కోరుతున్నామని నరసింహం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్యామ్ పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈ వారం అన్న క్యాంటీన్ దాత స్వర్గీయ కంటిపూడి వెంకటరాయుడు సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కంచిపూడి సత్తిబాబుఆర్థిక సాయంతో

**కాకినాడ జిల్లాజగ్గంపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గండేపల్లి మండలం ఎన్ టి రాజాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ కంటిపూడి వెంకటరాయుడు సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్తిబాబు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ప్రతిపక్షంలో ఉండి గత నాలుగు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్తిబాబు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పో తుల మోహనరావు, కొత్తకొండ బాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొల్లం రెడ్డి రామకృష్ణ, సాని పిన్ని విశ్వేశ్వరరావు,(చినబాబు) కే తిన వెంకన్న చౌదరి (బాబి), యిప్పర్ల సురేష్, చాగంటి వెంకట గోపాలకృష్ణ, ఈ రవికుమార్, ఇంజరపు పెద్దకాపు, బెల్లపు సూరిబాబు, పైడిమల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 22-07-2025

# జిల్లాలో పాలన అవినీతి ఆరోపణలమయమైందన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పార్వతీపురం మన్యం జిల్లాప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు పార్వతీపురం జిల్లాలో సుపరిపాలన చుట్టూ ఆరోపణలు రావడం బాధాకరమని, కూటమి పాలకులు ఉద్యోగాలు తొలగించడం...వాటిని అమ్ముకోవటం చేస్తున్నారని అని పలు పత్రికలు కథనాలు ప్రచురించడం ఇంకా బాధాకరమని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జి బత్తిన మోహన్ రావు, జిల్లా ఓబీసీ చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభమైనప్పటి నుండి జిల్లాలో పాలనాపరమైన వ్యవహారాలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు తొలగింపు, కొత్త వారి నియామకం, బదిలీలు తదితర వాటిపై పలువురు కూటమి నాయకులపై ఆరోపణలు రావటం బాధాకరమన్నారు. గత కొద్ది రోజులుగా సాలూరు మండలం కరాసువలస కేజీబీవీ స్పెషలాఫీసర్ ప్రశాంతితో పాటు వంట పని వారి సస్పెన్షన్ల వ్యవహారంలో సాక్షాత్తు జిల్లా మంత్రి, మంత్రి అనుచరులు, జిల్లా కలెక్టర్ తదితరుల వ్యవహార శైలిని ఆరోపిస్తూ పలు పత్రికలు కథనాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇది కూటమి పాలనకు నిదర్శనమా...? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అనుకూల, ప్రతికూల పత్రికలు సైతం ఆరోపణలు గుప్పిస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఉపాధి, వెలుగు, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో చిరు ఉద్యోగుల తొలగింపుతో పాటు వాటి నియామకాల పట్ల పలువురు నేతలు ఆరోపణలు ఎదుర్కోవటాన్ని పత్రికలు గగ్గోలు పెడుతున్నాయన్నారు. అంతేకాకుండా విద్య, వైద్యం, రేషన్ డీలర్లు, అంగన్వాడీ తదితర నియామకాల పట్ల అవినీతి ఆరోపణలు రావటం జిల్లాలో అవినీతి పాలన జరుగుతోందనటానికి నిదర్శనం అన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలకు, ఇటీవల జరిగిన గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు పాలకులు సిఫార్సు లేఖలు ఇవ్వటం, ఫోన్లు చేయటం సిగ్గుచేటు అన్నారు. అంతేకాకుండా వారి పి.ఏ. ల మంటూ పలువురు పలువురు వ్యక్తులు అధికారులకు ఫోన్లు చేయటం విచారకరమన్నారు. ముఖ్యంగా పాలకులు చెప్పు చేతల్లో జిల్లా అధికారులు తప్పు చేయటం బాధాకరమన్నారు. నాయకులు మాటలకు వత్తాసు పలికి ఉద్యోగులను తొలగిస్తున్న అధికారులపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ విద్యా శాఖ అధికారి నియామకం పట్ల కూడా ఆరోపణలు వచ్చాయన్నారు. ముఖ్యంగా కరాసువలస కేజీబీవీ వ్యవహారంపై ప్రభుత్వం కమిటీ వేసి దర్యాప్తు నిర్వహించాలన్నారు. అలాగే "వంట పోస్టులకు లంచాలు తినేశారు " పత్రికల్లో వచ్చిన కథనాలపై దర్యాప్తు నిర్వహించి ఆ నియామకాలను రద్దు చేయాలన్నారు. కంచే చేను మేసినట్లు సుపరిపాలన అందించాల్సిన మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆరోపణలు ఎదుర్కోవటం అత్యంత విచారకరమన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సుపరిపాలనకు తొలి అడుగు అని... ప్రచారం నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లాలో ఎదుర్కొంటున్న ఆరోపణల పై దృష్టి సారించాలన్నారు. ఇటీవల వస్తున్న ఆయాపత్రిక కథనాలపై ప్రజలకు ఇటు పాలకులు వాటి జిల్లా అధికారులు సమాధానం ఇవ్వాలన్నారు.

# చింతలూరు సొసైటీని అగ్రపథంలో నడిపించాలి.

జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు.

**ఆలమూరు, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నున్న కో ఆపరేటివ్ సొసైటీల అభివృద్ధి కోసం నియమించిన త్రిసభ్య కమిటీలు అంకిత భావంతో పనిచేసి అగ్రపథంలో పనిచేయాలని కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చింతలూరులో సొసైటీ కార్యాలయంలో సోమవారం జరిగిన త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక సొసైటీకి అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన నల్లా వెంకన్న నిబద్ధత కలిగిన నాయకుడని కితాబు నిచ్చారు. జనసేన పార్టీ లో నిస్వార్థంగా పనిచేసే నాయకులకు పదవులు వాటంతట అవే వస్తాయని చెప్పడానికి వెంకన్న నియామకం ఉదాహరణ అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో క్రమశిక్షణ,సేవాభావం కలిగిన పార్టీలో సభ్యులైనందుకు మనందరం గర్వపడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అధ్యక్షునిగా (వెంకన్న) సభ్యులుగా బుంగ చిన్నబ్బులు, కడలి రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి నేతలు వంటిపల్లి



పాపారావు, సలాది నాగేశ్వరరావు, వైట్ల శేషుబాబు, దేశాబత్తుల సత్యనారాయణ, వైట్ల గంగరాజు, గన్ని చిన్నబ్బు, సలాది జయప్రకాష్ , సర్పంచ్ సంగిత సుభాష్, చేకూరి కృష్ణంరాజు, ఎంపీటీసీలు తమ్మన భాస్కరరావు, పెద్దిరెడ్డి పట్టాభి, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

**సొసైటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజక వర్గ ఇన్చార్జ్



బండారు శ్రీనివాస్ ఆదేశాల మేరకు త్రికరణ శుద్ధిగా సొసైటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అధ్యక్షులు నల్లా వెంకన్న తెలిపారు. రైతుల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళే బాధ్యతను తీసుకుంటానన్నారు. తనకు పదవి రావడానికి కారకులైన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు.

# టిడిపి కరీముల్లా, నల్లమోతు హరిబాబులకు సత్కరించిన తూబాడు గ్రామ టిడిపి నాయకులు



**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో.. చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన టిడిపి కరీముల్లా ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో తుబాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం నాడు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలవ తో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నాదెండ్ల మండలం, నాదెండ్ల గ్రామానికి చెందిన నల్లమోతు హరిబాబు రెండవసారి నాదెండ్ల




సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి కూడా శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి నియోజవర్గంలో పార్టీ అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తూ అంచలంచెలుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహకా కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వివిధ నియోజకవర్గాలకు పార్టీ పరిశీలకులుగా సేవలందించి పార్టీ గెలుపుకి కృషి చేసిన కరిముల్లా కు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని 4 దశాబ్దాలుగా పార్టీకి నిబద్ధతగా పనిచేసే కరిముల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రైతులకు లబ్ధి చేకూరే విధంగా సేవలందించాలని,భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, పార్టీకి క్రమశిక్షణతో పని చేస్తే పదవులు వాట అంతట అవే వస్తాయని మన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఎప్పుడూ చెప్తూ ఉంటారని దానికి నిదర్శనమే నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా . అదేవిధంగా నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమోతు హరిబాబులే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్. ఐ టి డి పి నాయకులు మహమ్మద్ రఫీ. తెలుగు యువత నాయకులు షేక్ కరిముల్లా. గోపాలం నాగేశ్వరావు.తన్నీరు పుల్లారావు . తదితరులు ఉన్నారు

# రైతులను ఇబ్బందిపెట్టి... ప్రశాంతమైన పల్లెల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారు. : ప్రత్తిపాటి

నాడు రైతులను వేధించినవారు ఇప్పుడు

వారి గురించి మాట్లాడటం సిగ్గుచేటు.

వైసీపీ అరాచకపాలనకు విసుగుచెందే ప్రజలు

భారీమెజారిటీతో కూటమిపార్టీల్ని గెలిపించారు

**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోనివ్వకుండా చేసిన వారు.. ఇప్పుడు రైతుక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, గతపాలకులు చేసిన అరాచకాలు, విధ్వంసం, దుర్మార్గపాలనకు విసిగిపోయే ప్రజలు గతఎన్నికల్లో వారికి సరైన బుద్ధిచెప్పారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దాదాపు 60 నియోజకవర్గాల్లో ఎన్నడూ రానంత మెజారిటీ గత ఎన్నికల్లో కూటమిపార్టీలకు రావడానికి కారణం గత ప్రభుత్వ తప్పుడు విధానాలేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా నాదెండ్ల మండలం మల్లాయపాలెం, బుక్కాపురం, ఎండుగుంపాలెం గ్రామాల్లో జోరువానలోనూ ప్రత్తిపాటి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ప్రజల గడపతట్టి.. వారితో మాట్లాడుతూ, వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**వైసీపీపాలనపై విసుగు చెందే ప్రజలు కూటమిపార్టీలను గెలిపించారు**



నియోజకవర్గంలో సుబాబుల్ రైతుల్ని గతపాలకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారన్న ప్రత్తిపాటి, ప్రశాంతమైన గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారన్నారు. రైతుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అసెంబ్లీలో పొగాకు, మిర్చి రైతుల సమస్యలపై మాట్లాడానని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ పాలనపై తీవ్ర విసుగు చెందే, స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలు ఎన్నడూ లేనంత మెజారిటీతో కూటమిపార్టీల అభ్యర్థుల్ని గెలిపించారన్నారు. ఎండుగుంపాలెం గ్రామంలో నెలకు పింఛన్లకే రూ. 14లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. రూ. 17లక్షలవరకు తల్లికి వందనం సాయం అందించారన్నారు. త్వరలోనే మరెన్నో పథకాలు అమలుచేయడానికి



ముఖ్యమంత్రి, యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు సాగునీటి సంఘాల చైర్మన్ గా ఎన్నికైన రామారావుని గ్రామస్తుల సమక్షంలో ప్రత్తిపాటి అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, గట్టినేని సుమంత్, సింగయ్య, జయప్రసాద్, రాయన్న, ఇన్నయ్య, రాజు, అజితా, కళ్ళం రామారావు, గెరా అశోక్, సుభాని, సుజాతరావు, నాగబాబు, గట్టినేని విజయ్ సాయి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లు, డ్రైనేజీలు వెంటనే నిర్మించండి

కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కె. సంజయ్ కుమార్

**నెల్లూరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లాలోని సంగం మండలం జెండా దిబ్బ గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ కాలువలు సత్వరమే నిర్మించాలని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కె.సంజయ్ కుమార్ తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల వలన గర్భిణీ స్త్రీలు, రోగులు, పిల్లలు వృద్ధులు తీవ్ర ఇక్కట్లు పాలవుతున్నారని, 15 ఏళ్ల క్రితం వేసిన రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, అలాగే మురుగునీటి కాలువలు లేక ఇంటి చుట్టూ మురుగునీరు వల్ల కంపు కొడుతున్నాయని గ్రామస్తులు తో కలిసి కలెక్టర్ కు విన్నవించారు. సత్వరమే ప్రభుత్వం స్పందించి రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మాణం చేపట్టాలని, మానవతా దృక్పథంతో ప్రజల సమస్యలను అర్థం చేసుకోని పరిష్కరించాలని ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి కోరారు.కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, జిల్లా ఓబీసీ చైర్మన్ సిరివెళ్ల నరేష్, అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, షేక్ బాబు, సుభాని ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు ఆత్మీయ సత్కారం విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ దళిత ఐక్య సంఘాల నాయకులు పిలుపు...



**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27వ తేదీన గుంటూరులోని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఏసీ కాలేజీ నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ని సన్మాన కార్యక్రమం పురస్కరించుకొని విలేకరులు సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మరియు దళిత సంఘాల నాయకులు దళిత ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ నెల 27 జరుగు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగినది సన్మానం తో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్సీలకు సంబంధించిన వివిధ సమస్యలపై కూడా అర్జీలు తీసుకోవడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన 59 కులాల వారు వారి వారి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం కోసం అలానే చైర్మన్ కు సన్మానం జయప్రదం చేయడం కోసం తమవంతు బాధ్యతగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎస్సీ కమ్యూనిటీ కి చెందినవారు వేలాదిగా తరలి రావాలని పిలుపునివ్వడం జరిగినది

# మండల విద్యాశాఖాధికారి 2 గా రామ్మూర్తి బాధ్యతల స్వీకరణ.



**యస్ రాయవరం.. జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యస్ రాయవరం మండల రెండవ విద్యాశాఖాధికారిగా కె రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించినట్లు విద్యాశాఖాధికారి అప్పారావు తెలిపారు. సోమవారం ఉదయం మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సైతారుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్న కర్రి శ్రీరామ్మూర్తి యంఇవో 2 గా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతల స్వీకరించిన అనంతరం శ్రీరామ్మూర్తిని విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# కొత్తూరు ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ.



**ఆలమూరు,జూలై 21(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్ లోని స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు కంప్యూటర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) లో భాగంగా స్థానిక పారిశ్రామికవేత్త చింత నాగ సత్యనారాయణ మూర్తి(పిచ్చుక వారి బట్టల షాప్)పాఠశాలకు కంప్యూటర్ మరియు ప్రింటర్ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి అప్పాజీ పాల్గొని విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే కంప్యూటర్ విద్య ఆవశ్యకత గురించి తెలియజేశారు.దాతను మరియు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. కంప్యూటర్ విద్య వలన విద్యార్థులలో ప్రాథమిక దశ నుంచే వేగం, ఖచ్చితత్వం అలవడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె. నాగరాజేశ్వరి,పాఠశాల ప్రధానోపాధ్యాయుల వై .వి.వి. రమణ,ఉపాధ్యాయురాలు కె.సుజాత పాల్గొన్నారు.

# ఫోటో రైట్ అప్:- పార్టీ కార్యకర్త చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వరికుంటపాడు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని కాంచేరువు గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్త గొట్టి గుండాల శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన పెద్దకర్మ సందర్భంగా శ్రీనివాసులు చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జి పోక మహేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధుసూదన్ రావు,పొద మాధవరావు, గుంటుపల్లి నాగభూషణం, గ్రామ పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు



**సీతారాంపురం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** సీతారాంపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణ యందు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఏ రాజ్ కుమార్ ఆదేశాల ప్రకారం మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమవారం నాడు సహజ సిద్ధంగా ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, తదితర ఉత్పత్తులు స్టాల్ ద్వారా వినియోగదారులకు అమ్మడం జరిగినది, మోడల్ మేకర్ సురేష్ మాట్లాడుతూ సిబ్బంది మరియు రైతులు సొంత పొలంలో మోడల్ ద్వారా పండించిన ఉత్పత్తులను ఇక్కడ ప్రతి సోమవారం అమ్మడం జరుగుతుంది, ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు, ప్రకృతి వ్యవసాయం చేసి అందరూ రైతులు భూమి ఆరోగ్యం, మనుషుల ఆరోగ్యం, కాపాడుకోవాలని తెలిపారు, ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించుకొని నాణ్యమైన పంట దిగుబడులు తీసుకోవచ్చునని తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి బి, రవి, ఫార్మర్ సైంటిస్ట్ నాగలక్ష్మి, ఐ సి ఆర్ పి లు దేవ సహాయం సుల్తానా బేగం, శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు,

# చింతలూరు నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి విరాళం



**ఆలమూరు,జూలై 21(అఖండ భూమి న్యూస్):** చింతలూరు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో అభివృద్ధి పనుల నిమిత్తం సోమవారం ఆలమూరు శ్రీ మహాలక్ష్మి రైస్ మిల్ వెత్సా సత్తిబాబు,వెత్సా శంకరం, వెత్సా నానాజీ, వెత్సా రవిలు రూ. 25,116లు విరాళంగా అందించారు. ఆలయంలో జరుగుతున్న రాజగోపురాల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల నిమిత్తం ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో గన్ని వెంకట్రావు (చిన్నబ్బు), గన్ని సూరిబాబు, వైట్ల గంగరాజు, వైట్ల శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయచంద్రకు డ్వాక్రా సంఘాల మహిళలు సత్కారం



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వర రావు బలిజిపేట : వెలుగు సంఘాల కార్యాలయంలో డ్వాక్రా మహిళలు సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా అక్కడి డ్వాక్రా మహిళలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులు వారు చేస్తున్న వ్యాపారాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ప్రజలతో మమేకమై డ్వాక్రా సంఘాల మహిళలు విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఆగస్టు నెల 15వ తేదీ నుంచి మహిళకు ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నా అభిమానులు ఆశీస్సులతో క్షేమంగా తిరిగి వస్తా..

మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం..




**శంఖవరం: జూలై 21 (అఖండ భూమి న్యూస్):** నా అభిమానులు ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తిరిగి వస్తానని మాజీ మంత్రి వైసిపి పిఎసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ మెరుగైన వైద్య చికత్స కోసం హైదరాబాద్ వెళుతున్నానని ముద్రగడ పద్మనాభం అన్నారు. గత నాలుగు రోజుల కిందటి నుండి కాకినాడలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడం తో మెరుగైన వైద్యం అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ ముద్రగడ తనయుడు గిరిబాబుతో ఫోన్లో మాట్లాడడంతో సోమవారం ఉదయం బయలుదేరి ముద్రగడ పద్మనాభం హైదరాబాద్ వెళ్లారు. ముద్రగడ పద్మనాభం హైదరాబాద్ వెళ్లే ముందు కాకినాడ నుండి తన స్వగ్రామమైన కిర్లంపూడి గ్రామానికి వచ్చి కొంతసేపు కుటుంబ సభ్యులతో గడిపి అనంతరం నాయకులను కార్యకర్తలను అభిమానులను పలకరించారు. ముద్రగడ పద్మనాభం ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తున్నారనే విషయం తెలియడంతో ఉమ్మిడి తూర్పు గోదావరి జిల్లాల వైసీపీ నాయుకులు, కార్యకర్తలు అభిమానులు కిర్లంపూడి కి చేరుకుని మ ముద్రగడ ఆరోగ్య పరిస్థితి ని చూసి అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. ముద్రగడ త్వరగా కోలుకోవాలని కార్యకర్తల నాయకులు అభిమానులు భగవంతుణ్ణి ప్రార్థించారు.

## రాజీనామాపై వెనక్కి తగ్గిన ఎంపిపి బొలిశెట్టి గోవిందరావు.




**యస్ రాయవరం... జూలై 21 (అఖండ భూమి న్యూస్):** నిన్న రాత్రి తను తీసుకున్న రాజీనామా అంశంపై మండల పరిషత్ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు వెనక్కి తగ్గారు. సోమవారం ఉదయం పదకొండు గంటల సమయంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో అధిష్టానం పంపిన దూతగా వచ్చిన వైసిపి మాజీ రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎంపిపి బొలిశెట్టి గోవిందరావుతో చర్చించారు. తనరాజీనామా అంశం అధిష్టానం దృష్టికి వెళ్ళడంతో అప్రమత్తమై దిద్దుబాటు చర్యలలో భాగంగా ఆయన వచ్చి మీ సమస్యల పరిష్కారానికి అధినేత వద్దకు తీసుకు వెళతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాలుగురోజుల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలసి సమస్యల పరిష్కరించే వరకు రాజీనామా ఉపసంహరణ చేయాలని సూచించడంతో రాజీనామా అంశాన్ని నాలుగురోజులు వాయిదా వేస్తున్నట్లు ఎంపిపి గోవిందరావు తెలిపారు. అధినేత వద్ద తమ సమస్యలు పరిష్కారం కాకపోతే రాజీనామాకు కట్టుబడి ఉంటానని ఎంపిపి బొలిశెట్టి గోవిందరావు స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో జెడ్పీటిసి కాకర దేవి, ఎంపిసిలు, సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

## పసలపూడి సొసైటీ ఛైర్మన్ గా సత్తి వెంకట కృష్ణారెడ్డి(ఎస్వీ)ప్రమాణ స్వీకారం.




**రాయవరం,జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాయవరం మండల పరిధిలోని పసలపూడి గ్రామంలో ఉన్న శ్రీ చింతా నర్శిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగినది. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా త్రిసభ్య కమిటీ చైర్మన్ గా సత్తి వెంకట కృష్ణారెడ్డి(ఎస్వీ),సభ్యులుగా అనుసూరి శ్రీనివాసరావు, బుంగ పెద్ద ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కమిటీ సభ్యులు సంఘాభివృద్ధికి కృషి చేస్తు,నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటు వారికి సేవలు చెయ్యాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటు అన్నదాతకు అండగా ఉంటుదని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్వీ మాట్లాడుతూ రైతులకు సంఘం ద్వారా అన్ని రకాల సేవలు అందించడానికి కృషి చేస్తామని,నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కి ధన్యవాదములు తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ని పసలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,సొసైటీ త్రిమేన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకట కృష్ణారెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి,మల్లిడి సూరెడ్డి, నల్లమిల్లి వెంకన్నబాబు,నల్లమిల్లి సతీష్ రెడ్డి,మల్లిడి అమర్నాథ్ రెడ్డి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, అనుసూరి గోవిందరాజులు,సత్తి రాజారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రా ఎలక్ట్రికల్ టీం కెప్టెన్ రామకృష్ణ కు సత్కారం



**ఆలమూరు,జూలై 21(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ఉద్యోగుల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైన ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ అడబాల రామకృష్ణను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. రామకృష్ణ ఇంటి వద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చొప్పెల్ల సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్),చెముడులంక మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం తదితరులు మాట్లాడుతూ చెముడులంక గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే విధంగా రామకృష్ణ క్రికెట్‌లో రాణించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరింతగా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడబాల ఆదినారాయణ, కూటమి నాయకులు రాకుర్తి వెంకటేశ్వరరావు,అడబాల సత్యనారాయణ, దూలం వెంకటేశ్వరరావు, అడబాల వీర్రాజు,కొత్తపల్లి రాంబాబు, గుండుమళ్ల రాంబాబు, పామర్తి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హామీల అమలులో విఫలం, మాజీ మంత్రి విడుదల రజిని.





**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గం కన్వీనర్ మాజీ మంత్రి విడుదల రజిని అన్నారు. మండలంలోని తూబాడు గ్రామంలో సోమవారం రాత్రి మండల కన్వీనర్ మంగు ఏడుకొండలు అధ్యక్షతన ఏర్పాటుచేసిన బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ సంక్షేమం అంటే వైఎస్ జగన్ తోనే సాధ్యం అయిందని అన్నారు. వంచన అంటే బాబుది అన్నారు. గత 14 నెలల క్రితం అధికారంలోకి వచ్చి కోటప్ప ప్రభుత్వం రాష్ట్రంలో చేసింది ఏమీ లేదు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా చేశారని వైసీపీ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన అందించారు అన్నారు. తల్లికి వందనం పథకం లోకేష్ మనసులో నుంచి వచ్చింది అని చెప్పటం ఒక హాస్య పదం అన్నారు. కోటమనేతల మోసాన్ని ప్రతి ఇంటికి చేర్చవలసిన బాధ్యత వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. వంచనతో కూడిన పాలనపై తిరుగులేని పోరాటం సాగిద్దాం అన్నారు. ప్రజలు ఇప్పుడే కూటమిపాలనలో మోసపోయామని గుర్తిస్తున్నారు అన్నారు. గత వైసిపి హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పాలన అందించారు అన్నారు. కోటప్ప ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయించడం అభివృద్ధిగా ఎంచుకున్నారన్నారు. అనంతరం బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కరపత్రాలు ఆవిష్కరించి ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు కోటిరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మద్దూరి సీతారామరెడ్డి, అల్లడి రవికుమార్, మాజీ ఎంపీపీ కందుల వీరారెడ్డి, ఓలేటి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి.





పార్వతీపురం సిడిపిఓ ఆఫీస్ వద్ద అంగన్వాడీల ధర్నా

**పార్వతీపురం మన్యం జిల్లాప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారం, ఆరోగ్యం విద్య అందించడమేనని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్ తీసుకొచ్చి లబ్ధిదారులను అంగన్వాడి సెంటర్లకు దూరం చేసే విధానాలను అవలంబిస్తున్నాయని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరి అన్నారు. సోమవారం పార్వతీపురం స్థానిక సిడిపిఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పిఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే బియ్యం పప్పు ఆయిల్, గుడ్లు, బాల సంజీవిని కిట్లు, బాలామృతం తదితర సరుకులన్ని ఒకేసారిగా రావడంలేదని, దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. సరుకులు ఇచ్చేటప్పుడు అంగన్వాడి వర్కర్ ఫోటోతో పాటు లబ్ధిదారుల ఫోటోలు తీసి యాప్లో పెట్టాలని అధికారులు ఒత్తిడి చేయడం సమంజసం కాదని, ఆ సందర్భంలో సిగ్నల్ సమస్యలు చాలా ఎక్కువగా ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఒక సరుకును అందించి యాపులో జత చేయడానికి సుమారుగా రెండు మూడు గంటలు సమయం పడుతుందని, దీనివలన లబ్ధిదారులు మరియు అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. 2021 లో ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లలన్ని 90 శాతం చెడిపోయి ఉన్నాయని, యాప్ల నిర్వహణకు కావలసిన ఎటువంటి ట్రైనింగ్ గాని, నెట్వర్క్ స్పీడు లేదని, మారుమూల గిరిజన ప్రాంతాలకు అసలు సిగ్నలే అందడం లేదని అన్నారు. లబ్ధిదారుల రిజిస్ట్రేషన్లు సరుకుల పంపిణీ మొత్తం కార్యాచరణ యాప్ల ద్వారా జరగాలని అధికారులు ఒత్తిడి పెడుతుండడంతో భవిష్యత్తులో ప్రీ స్కూల్స్ సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందని, ఇది ఐసిడిఎస్ లక్ష్యానికే విరుద్ధమైనదని అన్నారు. కావున లబ్ధిదారులకు గతంలో వలె సంతకాలు పెట్టించుకుని సరుకులు ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని, అంగన్వాడీలకు గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ముఖ ఆధారిత ఎఫ్ఆర్ఎస్ లను రద్దు చేయాలని, ప్రీ స్కూల్స్ బలోపేతానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు గౌరీ మణి, టి.రాజేశ్వరి, విజయలక్ష్మి, రాజేశ్వరి మొదలగు నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సేవలో తరిస్తున్న సింహపురి వైద్య సేవా సమితి సేవలు అమూల్యం

కోవూరు జూలై.21.అఖండ భూమి

- గిరిజనుల వైద్య సేవలకు జయభారత్ హాస్పిటల్ లో ప్రత్యేకంగా 10 బెడ్లు.
- కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ సహకారంతో ఉచిత వైద్య చికిత్సల కోసం హెల్త్ కార్డ్స్ పంపిణి.
- "బాల సంస్కార్" అనే కార్యక్రమం ద్వారా గిరిపుత్రులు విద్యాబోధన.
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గిరిపుత్రులలో సామాజిక చైతన్యం తెచ్చే బృహతర కార్యంలో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండలం పడుగుపాడు సమీపంలోని చంద్రమౌళి నగర్ లో సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనులకు హెల్త్ కార్డ్స్ పంపిణి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఉచిత వైద్య చికిత్సల కోసం కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ సహకారంతో హెల్త్ కార్డ్స్ పంపిణీకి శ్రీకారం చుట్టిన సింహపురి వైద్య సేవా సమితి సేవలను ఆమె ప్రశంసించారు. వైద్య సేవలకే పరిమితం కాకుండా "బాల సంస్కార్" కేంద్రాల ద్వారా గిరిజన బిడ్డలకు విలువలతో కూడిన విద్యనందివ్వడం అభినందనీయమన్నారు. నెల్లూరు జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా నివసించేది తాను ప్రాతినిధ్యం వహించే కోవూరు నియోజకవర్గంలోనే అని అన్నారు. గిరిజనులలలో కొందరికి ఆధార్ కార్డులు కూడా లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పధకాలు అందుకోలేక పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చొరవ చూపి అధికారులతో మాట్లాడి కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ నిర్వహించి 500 మంది గిరిజనులకు ఆధార్ కార్డులు యిప్పించిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజనుల సేవలో తరిస్తున్న జయభారత్ హాస్పిటల్ నిర్వాహకులైన సింహపురి వైద్య సేవా సమితి సేవలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జయభారత్ హాస్పిటల్ జిఎం గురుప్రసాద్, సింహపురి సేవాసమితి ఉపాధ్యక్షులు బాల సుబ్బారావు, కోశాధికారి గుర్రం సుధాకర్, జిల్లా డెవలప్మెంట్ బోర్డు సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## వీధివిక్రయిదారుల కడుపు కొట్టొద్దు అందరికీ షాపులు ఇవ్వాలి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ డిమాండ్,



**నెల్లూరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** మహిళా శక్తి పేరుతో మైపాడు గేటు వద్ద 200 మందికి మంజూరు చేసినట్లే నగరంలో ఉన్న మిగతా వీధివిక్రయిదారులు కూడా షాపులు ఇవ్వాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, జిల్లా కార్యదర్శి పాశం నరసింహారావు, విక్రమ సింహపురి వీధివిక్రయిదారుల సంక్షేమ సేవా ట్రస్టు జిల్లా కార్యదర్శి నెల్లూరు వెంకటరత్నం సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు కలెక్టర్ ను కలిసి తమ సమస్యలను తెలియజేయడం జరిగింది, నగరంలో సుమారు 2000 మంది వరకు వీధివిక్రయిదారులు ఉన్నారని, కలెక్టర్ ద్వారా మిగతా వారికి కూడా షాపులు విచ్చే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది, రాష్ట్ర చరిత్రలోనే వీధి విక్రయిదారుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎవరు ఆలోచించలేదని తెలిపారు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నగరంలో ఒక నూతన వరవడిని తీసుకువచ్చారని, ప్రభుత్వాన్ని కార్పొరేషన్ అధికారులను ఒప్పించి మహిళలకు రుణం ద్వారా 200 మందికి షాపులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అది ఓర్వ లేని కొందరు నాయకులు, నారాయణ పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు, వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఏ రోజు వీధివిక్రయదారుల గురించి పట్టించుకున్న దాఖలు లేవని సంక్షేమ సేవా ట్రస్టు జిల్లా కార్యదర్శి నెల్లూరు వెంకటరత్నం విమర్శించారు, నగరంలో పేదరికంకి దిగువనున్న, ఆర్థిక అభివృద్ధి నోచుకోని మహిళలకు షాపులు ఇవ్వటం చాలా సంతోషకరమన్నారు, ఇంకా ఈ నగరంలో సుమారు 2000 మంది వరకు వీధివిక్రయిదారులు ఉన్నారని వారందరికీ కూడా షాపులు మంజూరు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ డిమాండ్ చేస్తుంది, ఆలు లేదు సులు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న సామెతగా, షాపులు పెడితే కాలుష్యం ఉంటుందని వందల ఎకరాలు కాలుష్యానికి గుర్రై పంటలు పండకుండా పోతాయని వైసిపి పార్టీ వాళ్లు ప్రకటించటం, వీధివిక్రయిదారుల కడుపు కొట్టడమేనని తెలిపారు, నెల్లూరు నగరంలో ఎన్నో కాలువలు పై స్కూళ్లు కాలేజీలు షాపులు షాపింగ్ మాల్ లు వెలిసి ఉన్నాయని, వాటి విషయంలో అన్ని పార్టీలు కలిసి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇస్తున్న షాపుల విషయంలో పేదవాళ్ళకి అన్యాయం చేయవద్దని పేర్కొన్నారు, వీధివిక్రయిదారుల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తే ప్రజలు క్షమించరని తెలియజేశారు, జిల్లా కలెక్టర్కు ఇచ్చిన అర్జీ కార్యక్రమంలో పాశం నరసింహారావు నెల్లూరు వెంకటరత్నం పాల్గొనడం జరిగింది

## అంగన్వాడిలంటే ప్రభుత్వాలకు ఎందుకు అంతా చులకన




**రాపూర్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాపూరు నెల్లూరు జిల్లా రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నందు రాపూర్ సైదాపురం మరియు కలువాయి మండలాల అంగన్వాడి కార్యకర్తలు తమకు రావాల్సిన రాయితీలను అందించాలని , పని భారం పెంచే యాప్ తొలగించాలని%జ×ుఖ% యూనియన్ ఆధ్వర్యంలో సిడిపిఓ సునంద కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జయసుధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్న మా డిమాండ్లను నెరవేర్చలేదని, %ఖీ=ూ% యాప్ బాల సంజీవని యాప్ వల్ల మాకు పని భారంతో బీపీలు షుగర్లు వస్తున్నాయని, వేతనం పెంచలేదని, ప్రభుత్వ పథకాలకు మేము అర్హులంకాదు, 2022లో ఇచ్చిన ఫోన్లు మొత్తం చెడిపోయాయి వాటితో ఎలా పనిచేయాలి, అంగనవాడీలంటే ప్రభుత్వాలకు ఎందుకంత చులకన అని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని, లేని యెడల రాష్ట్ర మొత్తం అంగన్వాడిలు కలిసి సమ్మె చేయుటకు వెనకాలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యదర్శి ప్రమీల, %జ×ుఖ% యూనియన్ సభ్యులు ప్రసాద్, పెద్ద పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఫేస్ యాప్ రద్దు చేసి పని భారం తగ్గించాలని ఆందోళన



**గలుగొండ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫేస్ యాప్ రద్దు చేసి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పై పడుతున్న పని భారం నుంచి విముక్తి కలిగించాలని కోరుతూ గొలుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గొలుగొండ ఐసీడీఎస్ సీడీపీఓ ప్రాజెక్టు ఎదుట ఆందోళన చేపట్టి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భ్రమరాంబ, మంగతాయారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఫేస్ యాప్ వల్ల సిబ్బంది కి పని భారం ఎక్కువ అయిందని కాబట్టి అంగన్వాడీ నిర్వహణకు సంబంధించి ఒక యాప్ మాత్రమే ఉండే విధంగా ప్రభుత్వం మార్పు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ లక్ష్యం బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పౌష్టికాహారం అందించిన ఆరోగ్య వంతులు ఉచ్చడం అన్నారు. ట్రాకర్ బాల సంజీవని యాప్ తీసుకు వచ్చి లబ్ధిదారులకు ఆహారం అందించే క్రమంలో ఓటిపీ ద్వారా ఈ కేవైసీ చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలన్న నిబంధనలు తొలగించాలి వారు విజ్ఞప్తి చేశారు. సర్వర్ సమస్య అధికంగా ఉంటుందని బాలింతలు గర్భిణీ స్త్రీలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు అధికంగా ఎదుర్కొంటున్నారు. 2022 సంవత్సరం లో సెల్ ఫోన్లు పంపిణీ చేసారని ఇప్పుడు ఆ సెల్ ఫోన్లు నెట్వర్క్ వేగంగా తీసుకోలేదని దీనివలన సమయానికి వర్క్ పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడతాయన్నారు. సకాలంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు సరుకులు ఇవ్వాలని అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు అని కానీ ఇది ఎలా సాధ్యం అని నెట్వర్క్ పనిచేయని సెల్ ఫోన్లు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ఎలా ?

## గొలుగొండ తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలంటూ గిరిజనుల ధర్నా



**గొలుగొండ. జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాతమల్లంపేట పంచాయతీ బుడ్డడపాడు గ్రామ గిరిజనులు, గొలుగొండ తహశీల్దార్ శ్రీనివాసరావు తప్పుడు పంచనామాలు తయారు చేసి తమ భూముల నుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు పాతమల్లంపేట సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న మాట్లాడుతూ, బుడ్డడపాడు గ్రామ గిరిజనులు తరతరాలుగా సాగుచేస్తున్న భూములను గిరిజనేతరులకు కట్టబెట్టేందుకు తహశీల్దార్ తప్పుడు పంచనామ రిపోర్టులు తయారు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాతమల్లంపేట పంచాయతీ కేంద్రంలోనే పంచనామ జరిపారని తెలిపారు. తహశీల్దార్ ప్రవర్తనపై జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా విచారణ జరిపించి తప్పుడు పంచనామాలను రద్దు చేయాలని, ఆయన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భూములపై సాగు చేస్తున్న గిరిజన రైతుల పేర్లకే "ఎంజాయ్‌మెంట్ (సాగు)" నమోదు చేయాలని కోరారు. ఈ ధర్నాలో సీఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, గిరిజన రైతులు సెగ్గే రాజుబాబు, టి. రాజుబాబు, ఎం.శివ, రమణమ్మ, పండియ్యా, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు

## బదిలీ పై వచ్చిన సచివాలయం ఉద్యోగులకు సత్కారం



గొలుగొండ అనకాపల్లి జిల్లా మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం సచివాలయానికి బదిలీ పై వచ్చిన ఉద్యోగులకు సందర్భంగా గ్రామ కార్యదర్శి కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ లోచల సుజాత విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఉద్యోగులకు పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం సభ్యులు పూర్తి సహకారం అందిస్తామని పంచాయతీ ప్రజలు అవసరాలకు తగిన విధంగా సేవలు అందించాలన్నారు. అలాగే ఇక్కడ పని చేసినంత కాలం సమన్వయం తో పనిచేయని సూచించారు. అనంతరం గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు మిగిలిన సిబ్బందితో కలిసి దుస్సాలువతో సత్కరించి సన్మానించారు. . ఈ కార్యక్రమానికి యం.పి.టి.సి చింతల. బుల్లి ప్రసాద్, కూటమి నాయకులు బొడ్డు జెమీలు, వార్డ్ మెంబెర్ యస్.అవినాష్ నాయుడు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు అనుభవం - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరం

- కోవూరు నియోజకవర్గం ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేస్తాం.

- కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తా..

- కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారు.

- ప్రజావసరాల తీర్చడం ప్రజా ప్రతినిధిగా నా కర్తవ్యం.


- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





**కోవూరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్థిక సంక్షోభంలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి కొడవలూరు మండలంలోని రామన్నపాలెం, మానేగుంటపాడు, ఆలూరుపాడు గ్రామ టిడిపి నాయకులు , కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పథకాల అమలు తీరుపై ఆమె ఆరా తీశారు. మీ ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ 'తల్లికి వందనం' పథకం అందిందా అని అడిగి తెలుసుకున్నారు.. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓప్పిగా వింటూ చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించవల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని రానున్న నాలుగేళ్ల అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకొనేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో చేపట్టామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారనన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇఫ్కో కిసాన్ సెజ్ మరియు మిధాని లలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇఫ్కో, మిధానిలలో పరిశ్రమలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కేంద్ర స్థాయిలో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్ సిక్స్ హామీలలో 80 శాతం అమలు చేసామన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ యిచ్చారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. భావి తరాల బంగారు భవిషత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. ఒన్ క్లాస్ ఒన్ విధానం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయిందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. 1 వ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే అధికారులు, ప్రజా ప్రతినిధుల ఇంటికెళ్లి పెన్షన్ అందివ్వడంతో పాటు స్తానిక సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించి ప్రజా సేవ చేసే అవకాశం కల్పిస్తున్న చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి %+ఎచీ% శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు డేగా దయాకర్ రెడ్డి, కాకి శీనయ్య, నిశ్చల్ రెడ్డి, వినీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, టిడిపి బూత్ కమిటి కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# నేతల ముందస్తు సూచనలు అమలు చేయని అధికారుల నిర్వాకం వల్లే ప్రధాన







కూడళ్లు జలమయం...!?

మున్సిపల్ అధికారుల ఉదాసీనత కావచ్చు , నిర్లక్ష్యం ఏదైనా కావచ్చు , ప్రధాన వ్యాపార కూడళ్లు. విద్యా బోధనలయల ప్రాంతాలు.. జలమయ్యాయి,విద్యార్థులు,వ్యాపారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురైయ్యారు..

సంజీవనగర్‌ను ముంచెత్తుతున్న వర్షపు నీరు

ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో

సంజీవనగర్ వాసుల సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని ప్రత్తిపాటి ఆదేశాలు

చిలకలూరిపేట కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణాభివృద్ధిపై పదేపదే సమీక్ష సమావేశాలు నిర్వహించి మురుగు కాల్వల పై ఉన్న ఆక్రమణలు తొలగించి కాలువల్లో పేరుకుపోయిన షిల్ట్ ను తొలగించి కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు సూచనలు ఇచ్చిన, మున్సిపల్ అధికారుల ఉదాసీనత కావచ్చు , నిర్లక్ష్యం ఏదైనా కావచ్చు , ప్రధాన వ్యాపార కూడళు ,.కూరగాయల మార్కెట్ ప్రాంతం,గ్రంధాలయం బజార్ , కళా మందిర్ సెంటర్.అర్.వి.యస్.సి వి. యస్ హైస్కూల్ ప్రాంతం, గౌడ పాలెం. జలమయం అయ్యాయి .

**సంజీవనగర్ వాసులకు ఏళ్ల తరబడి వాన నీటి సమస్య...**

33 వ వార్డు సంజీవనగర్ వాసులు ఏళ్ల తరబడి వర్షపు నీటి సమస్యతో సతమతమవుతున్నారు. ప్రతి వర్షాకాలంలోనూ ఈ ప్రాంతం వాగును తలపించేలా నీటితో నిండిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై నుంచి వచ్చే వర్షపునీరంతా అక్కడున్న కల్వర్టుల వల్ల సంజీవనగర్‌లోకి ప్రవహిస్తోందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోతున్నారు.వర్షపునీటితో పాటు పాములు, పురుగులు, చెత్తాచెదారం కూడా ఇళ్లలోకి చేరి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని సంజీవనగర్ నివాసితులు మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లడం వారు ఇటీవల స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పట్టణాభివృద్ధి పై జరిపిన సమీక్ష సమావేశంలో ఆ వార్డు కౌన్సిలర్ ఆ సమావేశానికి హాజరు కాకపోయినప్పటికీ స్వయంగా మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సంజీవనగర్ వాసులు పడుతున్న ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేందుకు అంచనాలు తయారు చేసి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ , ఇంజనీరింగ్ అది

# సామాజిక కార్యకర్త మేకల కృష్ణ అరెస్ట్

టిప్పర్ల నిలుపుదల ఉద్యమాన్ని భగ్నం చేసిన పోలీసులు

చట్ట ప్రకారం సాధించలేకపోయాం న్యాయస్థానం ద్వారా సాధిద్దాం





**శంఖవరం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి, శంఖవరం మండలాల్లోని గ్రామాల మీదుగా తిరుగుచున్న భారీ టిప్పర్లను నిలుపుదల చేయాలనే లక్ష్యంతో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సామాజిక కార్యకర్త మేకల కృష్ణను సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో అన్నవరం ఎస్సై శ్రీ హరిబాబు అరెస్టు చేశారు. గడిచిన ఏడాది కాలంగా తుని నుండి రౌతులపూడి, శంఖవరం, కత్తిపూడి గ్రామాల (టికె రోడ్డు) మీదుగా అక్రమంగా లాట రైట్, గ్రావెల్, నల్ల రాతి బండలను తరలిస్తూ అనుమతులు లేకుండా అక్రమంగా వందలాది భారీ టిప్పర్ల తిరుగుచున్నాయి. ఈ టిప్పర్ల నిలుపుదల కోసం సామాజిక కార్యకర్త మేకల కృష్ణ గడిచిన ఆరు నెలలగా మండల%ఎ% డివిజన్ జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తూ, అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉన్నాడు. అయినప్పటికీ అధికారులు కనీసం నామమాత్రపు చర్యలు కూడా తీసుకోకపోవడంతో ఈనెల 21(నేటి) నుండి 25 వరకు రిలే నిరాహార దీక్ష, 26 నుండి అమరణ దీక్షను చేపట్టి, శాంతియుతంగా ఉద్యమానికి దిగుచున్నానని ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరాడు. దీనితో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సంఘీభావం తెలిపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి శంఖవరంలోని మెయిన్ రోడ్ లో టిప్పర్ మోటార్ సైకిల్ ను ఢీ కొట్టడం, కొందరు యువకులు రోడ్డు రవాణాలను నిలుపుదల చేయగా, అన్నవరం ఎస్సై శ్రీ హరిబాబు శంఖవరం చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేశారు. ఈ ఘటనను బూచిగా చూపి నిరాహార దీక్ష ప్రారంభించే ముందు సెక్షన్ 151 ప్రకారం శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పి సామాజిక కార్యకర్త మేకల కృష్ణను అరెస్టు చేసి, అన్నవరం పోలీస్ స్టేషన్కు తరలించారు. దీనితో శంఖవరం లోని సిబ్బంది వీధిలో అప్పటికే సిద్ధమైన అల్లూరి సీతారామరాజు నిరాహార దీక్ష శిబిరంలో మేకల కృష్ణ కుమారులు, భార్య సూర్యకళ ప్రజలు, మహిళలు కూర్చుని తమ నిరసన తెలిపారు. అనంతరం 11 గంటల సమయంలో పూచికత్తు పై షరతులతో కూడిన బెయిల్ మంజూరు కావడంతో మేకల కృష్ణ ను విడుదల చేశారు. దీంతో దీక్షా శిబిరానికి చేరుకున్న కృష్ణ తనకు ప్రస్తుతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారని, కొందరు అధికారులు వక్రమార్గంలో పయనించి, ప్రజా సమస్యలను గాలికి వదిలేసారన్నారు. అందువల్లే తాను దీక్షకు దిగేందుకు సిద్ధపడ్డానన్నారు. కానీ కొన్ని శక్తులు కుట్రతో వ్యవహరించడం వల్ల దీక్షకు భగ్నం కల్పించారని, అయినప్పటికీ తన పోరాటం ఆపలేరని, చట్టపరంగా సాధ్యం కాలేదని, మనకున్న ఒకే అస్త్రం న్యాయస్థానాలని ఆశ్రయించైనా టిప్పర్లను నిలుపుదల చేస్తానని అన్నారు. అప్పటివరకు తన ఉద్యమంలో భాగంగా ప్రజా సమస్యలపై ఏదో ఒక రకంగా పోరాడుతూనే ఉంటానన్నారు. సామ సామాజిక కార్యకర్త మేకల కృష్ణకు శంఖవరం, రౌతులపూడి మండలాల గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి, అండగా ఉంటామని సంఘీభావం తెలిపారు. కృష్ణ అరెస్ట్ అనంతరం దీక్షా శిబిరంలో నిరసన తెలుపుతున్న కృష్ణ కుమారులు, భార్యకు శంఖవరం మండల అధ్యక్షుడు పర్వత రాజబాబు తోపాటు పలు గ్రామాల ప్రజలు సంఘీభావం తెలిపారు.

# రెండో శనివారం హాలీడే ఇవ్వడానికి అసలు కారణం ఏంటో తెలుసా.?..



**శేరిలింగంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** శని,ఆదివారాలు సెలవు దినాలు అనేది ఐటీ రంగం వచ్చాక సర్వసాధారణంగా మారిపోయింది. అయితే స్వాతంత్రానికి ముందు నుంచే రెండో శనివారం సెలవుగా అమలవుతోంది, అయితే ఈ సంప్రదాయం ఎలా వచ్చింది.? దీని వెనకాల ఉన్న అసలు చరిత్ర ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించడం వెనకాల ఒక భావేద్వగంతో కూడిన కారణం ఉందని మీలో ఎంత మందికి తెలుసు.? అవును మనం సరదాగా ఎంజాయ్ చేసే ఈ హాలీడే వెనకాల ఒక బలమైన కారణం ఉంది.19వ శతాబ్దంలో బ్రిటిష్ పాలన కాలంలో, ఓ అధికారికి సహాయకుడిగా పని చేస్తున్న వ్యక్తి ప్రతి రోజు అంకితభావంతో పనిచేసేవాడు. అతని సేవలు చూసి బ్రిటిష్ అధికారి ఎంతో మెచ్చుకునేవాడు. అయితే సహాయకుడికి నెలరోజుల్లో ఒక్కసారి మాత్రమే తల్లిదండ్రులను కలిసే అవకాశం ఉండేది. కాలక్రమంలో అతనిపై బాధ్యతలు పెరగడం వల్ల సెలవుల సంఖ్య తగ్గిపోయింది. దీంతో కుటుంబాన్ని కలవడం కష్టమైపోయింది. అది గమనించిన అతని తల్లిదండ్రులు ఒకరోజు అతని అధికారిని కలిసి మాట్లాడారు. "మా కొడుక్కి కనీసం నెలకోసారి సమయం ఇవ్వండి, మా వెంట పంపండి" అని కోరారు. ఈ అభ్యర్థన ఆ అధికారి మనసును తాకింది. తన సహాయకుడి సేవలను గుర్తించి, వ్యక్తిగత జీవితానికి విలువ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నాడు. ఆ పేరెంట్స్ కోరికకు ఫిదా అయిన ఆ బ్రిటిష్ అధికారి నెలలో రెండో శనివారాన్ని సెలవుదినంగా ప్రకటించాలని నిర్ణయించారు. అది వారానికి మధ్యలో కాకుండా ఆదివారం సెలవుకు సమీపంగా ఉండడంతో, వరుసగా రెండు రోజులు విశ్రాంతి దొరుకుతుందని భావించారు. ఇలా రెండో శనివారం సెలవు దినంగా మారింది.మొదట్లో ఈ సెలవును కేవలం బ్రిటిష్ అధికారి సహాయకుడికి అమలు చేసినా ఆ తర్వాత ఈ సెలవును అందరికీ వర్తింపజేశారు. బ్రిటిష్ అడ్మినిస్ట్రేషన్ కొన్ని ప్రభుత్వ విభాగాల్లో రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించింది. ముఖ్యంగా బ్యాంకులు, ప్రభుత్వ ఆఫీసులు ఈ విధానాన్ని అమలు చేశాయి. కాగా స్వతంత్ర భారత్‌లో కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కొన్ని విభాగాల్లో రెండో శనివారాన్ని అధికారిక సెలవుగా కొనసాగిస్తున్నారు. ఆదివారం సెలవు అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇది కూడా బ్రిటీషర్ల నుంచే వచ్చింది. దీని వెనకాల మతపరమైన కారణం ఉంది. క్రైస్తవ విశ్వాసం ప్రకారం దేవుడు ప్రపంచాన్ని ఆరు రోజుల్లో సృష్టించి ఏడవ రోజు విశ్రాంతి తీసుకున్నాడు. ఆ రోజే ఆదివారమే. అందుకే బ్రిటిష్ పాలకులు ఆదివారం సెలవుగా ప్రకటించారు. 1843లో భారతదేశంలో ఈ విధానం అమలులోకి వచ్చింది.

## చెయ్యురు సహకార సంఘ

# చైర్ పర్సన్ గా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం



**—ట్రేనికోన జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అట్టహాసంగా చెయ్యురు సహకార సంఘా నూతన పాలకవర్గం కొలువు తీరాయి చెయ్యురు సహకార సంఘ చైర్ పర్సన్ గా త్సవటపల్లి శ్రీనివాస్, సభ్యులుగా పెయ్యల ముత్యారావు గుబ్బల రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మరియు చెయ్యురు సర్పంచ్ చెల్లి సురేష్ , మాజీ మత్స్యకార చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, త్సటపల్లి నాగేంద్ర, ముమ్మిడివరం మార్కెట్ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ , కాట్రేనికోన మండల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు గిడ్డి చంటి కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్న సర్పంచ్

జకీయ ప్రయోజనాల కోసమే శ్మశాన వాటిక సమస్య తెరపైకి

సిహెచ్ నాగపురం కుటమి నాయకులు విమర్శలు



**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రాజకీయ ప్రయోజనాల కోసమే శ్మశాన వాటిక షెడ్డు నిర్మాణ విషయంలో సర్పంచ్ యలమంచిలి రఘు రామ చంద్రరావు వివాదం రాజేస్తున్నరని సిహెచ్ నాగపురం పంచాయతీ కుటమి నాయకులు కొలగాని రామారావు (టిడిపి మాజీ సర్పంచ్) టిడిపి సీనియర్ నాయకులు బొప్పన ప్రసాద్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రేగుబళ్ళ సాంబశివ దుయ్యబట్టారు. ఇటివలన సర్పంచ్ యలమంచిలి రఘు రామ చంద్రరావు పాఠశాలకు ఎదురుగా శ్మశాన వాటిక షెడ్డు నిర్మాణం రద్దు చేయాలని దీనిపై జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసినట్లు కూడా విలేకర్లు సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన కుటమి నాయకులు కొలగాన రామారావు బొప్పన ప్రసాద్ రేగుబళ్ళ సాంబశివ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సిహెచ్ నాగా పురం గ్రామంలో స్మశాన వాటిక వివాదం చోటుచేసుకుంది పంచాయతీ సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్ర ఫిర్యాదు పై గ్రామస్తుల తీవ్రంగా ఖండించారు. సుమారుగా 40 50 సంవత్సరాల నుండి స్మశానం వాటిక అక్కడే ఉందని స్కూల్ కి సుమారుగా 120 మీటర్ల దూరంలో ఉందని సర్పంచ్ ఆవు చనిపోతే అక్కడే పాన్పు వేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్పంచ్ రాజకీయ కుట్ర తప్ప ఇక్కడ ఏమీ లేదని రామస్తులంతో స్మశానం ఇక్కడే కావాలని గ్రామసభ తీర్మానం చేయడం జరిగిందని వెల్లడించారు. గ్రామస్తులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. స్మశానం ఇక్కడే కావాలి ఇక్కడే కావాలని నినాదాలు పలికారు. స్కూల్స్ చైర్మన్ జైతు అప్పారావు మాట్లాడుతూ స్మశానం వాటిక కట్టడం మాకు ఎటువంటి అభ్యంతరం లేదని మా స్కూలుకు ప్లహరి గోడ ఉందని దాన

# మద్యపాన బెల్టు షాపులు మొబైల్ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి.



**దుత్తలూరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** దుత్తలూరు మండల పరిధిలో ఉన్న బ్రాంది షాప్ ల యాజమాన్యం విచ్చలవిడిగా గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులను నిర్వహించడం, పనిలో పనిగా పక్క రాష్ట్రము నుండి చీప్ లిక్కర్ ను దిగుమతి చేస్తున్నట్లు ప్రజలు తెలిపినట్లు ఎం. ఆర్. పి. ఎస్ మండల ఇంచార్జి గొల్లపల్లి మోహన్ రావు మాదిగ మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యపానం పేద ప్రజల జీవితాలతో ఆట్లాడుతున్న బెల్ట్ షాప్ లను వెంటనే తొలగించాలి అని కోరారు ఈ విషయం కై అధికారులు తక్షణమే నిఘా ఏర్పాటు చేసి బెల్ట్ షాపు నిర్వాహలపై మరియు ప్రోత్సాహం చేస్తున్నా వారి ఫై చర్యలు తీసుకోవాలి లేదంటే శ్రీయుత జిల్లా కలెక్టర్ నెల్లూరు వారిని కలసి పిర్యాదు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి. ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి మాదిగ, ఎం. ఎస్. పి మండల అధ్యక్షులు బర్రె అర్జున్ మాదిగ పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ చిన్నపాటి వర్షానికే యానం నియోజకవర్గంలో పలురోడ్లు-వీధులు జలమయం





**యానం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే యానం నియోజకవర్గంలో పలురోడ్లు-వీధులు జలమయం ప్రజా పనులశాఖ-మున్సిపల్ కార్యాలయ ఇంజనీర్ల పనితీరులపై మండిపడుతున్న యానం ప్రజలు.. ప్రజల అవసరార్థం ప్రభుత్వం ఒకరోడ్డు వేయాలన్నా మురికి కాలువలు నిర్మించాలన్నా ప్రజాపనుల శాఖ మరియు మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఇంజనీర్లు అంచనావేసి మరియు వారి పర్యవేక్షణలో రోడ్లు-మురికి కాలువలు నిర్మించాలి,దీనికి భిన్నంగా యానం ప్రజా పనులశాఖ-మున్సిపల్ అధికారుల తీరుతెన్నులు, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలు, నిద్రమత్తులో ప్రజా-పనులశాఖ, మున్సిపల్అధికారులు ఉన్నారని చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని రోడ్లపై వర్షపునీరు పోవాలంటే కొన్నిచోట్ల మురికికాలువలు లేక కొన్నిచోట్ల మురికి కాలువల నిర్వహణ సక్రమంగాలేక పలు రోడ్లు-వీధులు జలమయం అవుతున్నాయని, రోడ్లపైన ఎక్కడికక్కడ నీరు నిల్వఉంటుందని అందువలన పాదచారులు- వాహనదారులు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారని, పలుచోట్ల మురికి కాలువలపై అక్రమ కట్టడాలు కట్టడంవలన మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేయడానికి వీలులేనంతగా మురికి కాలువలు ఉన్నాయని, పలుమార్లు పలువురు ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకునే స్థితిలో లేరని ప్రాంతీయ పరిపాలన, ప్రజాపనులశాఖ, మున్సిపల్ అధికారులపై మండిపడ్డ ప్రజలు...

# తాండవ ఆయకట్టు రైతుల అభీష్టం మేరకే కరీఫ్ కు నీటిని విడుదల చేస్తామని తాండవ డి ఈ అనురాధ చెప్పారు



**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాతవరం జనవరుల శాఖ సెక్షన్ కార్యాలయంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి 15వ తేదీ లోపు నీటిని విడుదల చేయాలని రైతుల కోరారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ఖరీఫ్ కు నీటి విడుదల సమయంలో తాండవ జలాశయానికి జల హారతి కార్యక్రమం కూడా చేపట్టనున్నమని తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయుకట్టు రైతులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం శృంగ వరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేముడు పీకే గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు నాని బాబు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు నాతవరం జడ్పిటిసి అప్పలనర్స మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ వివిధ గ్రామాలనుంచి వచ్చిన నీటి సంఘం అధ్యక్షులు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 22-07-2025

## మల్లికార్జున కార్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వెంకట్ రెడ్డి....



**ఆలేరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున కార్య జన్మదినం సందర్భంగా సోమవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్గే నివాసానికి వెళ్లి, జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు....

## సంగారెడ్డి కంది బజార్లో బోనాల వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి పట్టణం కింది బజార్లో సోమవారం బోనాల వేడుకలు నిర్వహించారు మహిళలు తలపై బోనాలను ధరించి ఎల్లమ్మ అమ్మవారికి సమర్పించారు బిజెపి రాష్ట్ర నాయకులు జగన్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు కోరిన వారికి కొంగు బంగారం గా ఉండాలని ప్రత్యేకంగా దర్శించుకున్నారు

## బోత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు ఆధ్వర్యంలో గంధమల్ల గ్రామానికి చెందిన బొందుగుల యాదగిరి ఇటీవల మరణించిన విషయం బొత్త ఫౌండేషన్ చైర్మన్ రాములు ఆధ్వర్యంలో యాదగిరి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శాగ రాజు, నాయకులు గడిపే సత్యనారాయణ, శాగ కనకరాజు, రామచందర్, మడిశెట్టి సురేందర్, ఇటికాల బాలు నరసయ్య, శాగ మల్లయ్య, గడిపే సత్యనారాయణ, శాగ లింగయ్య, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## జీవో నెంబర్ 49ను వెంటనే రద్దు చేయాలనీ రోడ్డుపై బైటాయించిన ఆదివాసీలు



**బెల్లంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా దేవాపూర్ గ్రామంలో రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా సోమవారం అన్ని షాపులు స్వచ్ఛందంగా బందుచేసారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ...అడవులలో ఉన్న ఖనిజ సంపధను దోచుకోవాలనే ఉద్దేశ్యంతో టైగర్ రిజర్వ్ పేరుతో ఆదివాసుల యొక్క హక్కులను పక్కన బెట్టి కేంద్ర%శీ% అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు జీఓ నంబర్.49 తీసుకువచ్చారని, ఈ జీవో వలన ఆదివాసులు చాలా నష్టపోతారని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 49ను రద్దు చేయాలనీ,లేని యెడల ఆదివాసుల%శీ% అందర%శీ% ఏకమై ప్రజా పాలకుల ఇండ్లను,కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ బంధు పిలుపునకు దేవపూర్ లోని వ్యాపారస్తులు సంపూర్ణంగా షాపులు బందు చేసారూ. అక్కడికి చేరుకున్న దేవపూర్ ఎస్ఐ గంగారాం నాయకులతో మాట్లాడి రాస్తా రోకో విరామింప్పజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తీజ్ పండుగక వేడుకకు ప్రభుత్వ విప్ కు ఆహ్వానం



**తుర్కపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామ పంచాయతీ మధిర గ్రామం అయిన కేవుల తండాలో జూలై 24న బంజారా సోదరులు నిర్వహించే తీజ్ పండుగ వేడుకకు హాజరుకావాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ పండుగ వేడుకకు విరాళం అందజేశారు....

## పెద్ద కందుకూరులో ప్రభుత్వ విప్ బీర్ల పర్యటన



**యాదగిరిగుట్ట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. గ్రామానికి చెందిన గువ్వల కిష్టయ్య అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స తీసుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయన కిష్టయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. రుద్ర నిర్మలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కొమ్మ గాని రవి వికలాంగుడు కావడంతో ఇల్లు నిర్మాణం కోసం 50 సిమెంటు బ్యాగులను అందజేస్తామని హామీ ఇచ్చారు.....

## పెన్షనర్స్ డే వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయిలయ్య








**యాదగిరిగుట్ట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే 28వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు నిర్వాహకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం వారి సమస్యలను బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకొని వెళ్లగా వారి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తానని బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు....

# నేడు జరిగే ఆసరా పెన్షన్ దారుల సన్నహాక సదస్సును జయప్రదం చేయండి



ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు చంద్రస్వామి

### మాదిగ పిలుపు....

**ఆలేరు జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నేడు అన్ని రకాల ఆసరా పెన్షన్ దారుల సదస్సును నిర్వహిస్తున్నామని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లా చంద్ర స్వామి మాదిగ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలకు, ఇతర ఆసరా పెన్షన్లను 2,000 నుండి 4000 రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సు విజయవంతం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలలో వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రస్వామి మాదిగ మాట్లాడుతూ పెన్షన్ దారుల సమస్యలపై కులంకుశంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సదస్సుకు అన్ని రకాల పెన్షన్ దారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రామ్ గొల్ల శ్రీనివాస్ మాదిగ, కోయ సమ్మయ్య మాదిగ, బాలు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పల్లెపాటి చంద్రహాస్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయుట పెన్షన్ దార్ల సంఘం నాయకులు వెల్లోజు వెంకటాచారి, రామస్వామి, గ్యాల నాయక్, అంజయ్య, వెంకటేష్ గౌడ్, భాను నాయక్, ఉప్పలయ్య, జగదీష్, కరుణాకర్, బుర్ర నరసింహ మాదిగ, బోర్ర శంకరయ్య,, గడ్డం రాములు, గ్యార లక్ష్మయ్య, బోర్ర నరసింహ మాదిగ, మోత్కుపల్లి నాగమ్మ, లింగంపల్లి కలమ్మ, బోర్ర నర్సమ్మ, చిలిమిల రాములమ్మ, తుదుం సాయి, మోత్కుపల్లి శ్రీకాంత్, ముదుగుల కిట్టు, గ్యార నవీ, మోత్కూపల్లి నవీన్, కొంపల్లి అనిల్, లింగంపల్లి భాను, సిద్ధంకి జైపాల్, తదితరులు పాల్గొన్నారు....

# జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

### తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ద్వితీయ మహాసభలో వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




**సూర్యాపేట, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులందరూ సంఘటితంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ బాగ్లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ద్వితీయ మహాసభలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసి ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తీసుకువెళ్లడమే కాకుండా తమ గురించి తమ కుటుంబం గురించి ఆలోచించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల హక్కులు సాధించుకోనేందుకు అందరూ కృషి చేయాలని యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగా కృషి చేయాలని అన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇవ్వాలి లేదా ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అన్ని ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి జర్నలిస్టుకు కుటుంబానికి ఏడాదికి నాలుగు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ప్రతిరోజు ఒక లీటర్ పెట్రోల్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వార్తల సేకరణ అందిస్తున్న జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారం అందే విధంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రులకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. మాట్లాడిన అనంతరం అసోసియేషన్ తరఫున రెండు లక్షల బీమా పథకానికి సంబంధించిన బాండును రిలీజ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోట్టే నాగరాజు యాదవ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహులు రాష్ట్ర న్యాయ సలహాదారులు రామకృష్ణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామకృష్ణారెడ్డి సూర్యాపేట మెదక్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ చేపూరి సాయిబాబు కొండ శ్రీనివాస్ రాకేష్ కుమార్ లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు కార్యదర్శులు మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్



**సూర్యాపేట, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి గాంధీనగర్ సమీపంలోని కేపీఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా శాఖ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంధం రంగారావు, కోశాధికారిగా సన్నీల్ల యాదయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా పార్వతిలను ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు జె. చంద్రయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అబ్జుర్వర్ లుగా తాళ్ల శ్రీనివాస్, శక్రు నాయక్, వెంకటరత్నంలు వ్యవహరించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలి..



**అమీన్ పూర్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని అమ్మవారి దేవాలయాలలో నిర్వహించిన బోనాల పర్వదినం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య బోనాల పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు

## తారనగర్ తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్.



**శేరిలింగంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఆషాడ మాసం బోనాలను పురస్కరించుకొని సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం తారా నగర్ తుల్జా భవాని అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్ తన మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు హైదరాబాదు, అలాగే కాంగ్రెస్ పార్టీ అంచలంచలుగా అభివృద్ధి చెంది అన్ని రంగాలలో సీనియర్ నాయకులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని ప్రజలు భావిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, మహిళా సంఘాలు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులకు పెన్షన్లు, రైతు భరోసా, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయడంలో నిమగ్నమయ్యారని జరిపేటి జైపాల్ స్పష్టం చేశారు, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అఖండ విజయం సాధించి గెలుపొందుతారని జైపాల్ పేర్కొన్నారు, ఇప్పటికైనా హైదరాబాద్ నగర ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, అలాగే శంకర్పల్లి చేవెళ్ల, రంగారెడ్డి పటాన్చెరువు కృష్ణారెడ్డిపేట, షాద్నగర్, రాజాపూర్ జడ్చర్ల, కేశంపేట గండిమైసి ఆమనగల్, నవాబుపేట, కారుర్, రాజాపూర్, మండలాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు అఖండ విజయంతో గెలుస్తారని తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఘనంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిన్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆఫీసులో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, చాట్ల వంశీకృష్ణ, పిడుగు మమతా సాయిబాబా, బండారి శ్రీకాంత్, కనపర్తి అరవింద్, యూత్ సభ్యులు, నరసొల్ల మహేష్, మున్నా, పండు శ్రీకాంత్,శశి, శివ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు... జరుపుకున్న ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్



**శేరిలింగంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలను సోమవారం ఎంపీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్ కార్యాలయంలో కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు, కేక్ కట్ చేసి ఆయన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు తినిపించారు, అనంతరం జరిపేటి జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం చిన్న వయసు నుండి నేను పోరాటం చేస్తూనే ఉన్నానని తోటి కార్యకర్తలకు చెప్పారు, ఎన్ని పార్టీలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని వదలకుండా ఉన్నందుకే ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నన్ను గుర్తించి ఒక సీనియర్ నేతగా నన్ను భావించి పెద్ద పదవులు నాకివ్వడం గర్వకారణంగా ఉందన్నారు, ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉంటానని హామీ ఇచ్చారు, దీంతో సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రాజు, రాజేంద్ర, కవిరాజ్, సూర్య రాథోడ్, జహంగీర్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి నా లక్ష్యం...

### సీఎం రేవంత్ రెడ్డిని బి ఆర్ ఎస్ క్యాడర్ ఆరోపణలు చేస్తే సహించను.

### స్పోక్ పర్సన్, డైనమిక్ లేడీ డాన్ టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త...



**శేరిలింగంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** న్యూస్. కే. బి.రాజు, స్పోకెన్ పర్సన్ డేషింగ్ డైనమిక్ డైనమిక్ లేడీ డాన్ టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త సోమవారం పొలిటికల్ పవర్ దినపత్రికతో ఆమె మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నోటికి వచ్చినట్లుగా మాట్లాడడం సమంజసం కాదని, గోటి కాయలు ఆటలాడే పిల్లలు కూడా ఇలాంటి మాటలు మాట్లాడరని ఆమె దుయ్యబట్టారు, అమెరికాలో బతకడానికి పోయినోళ్లకు ఈ మాటలు ఎందుకు వస్తాయని తీవ్రంగా ఖండించారు, కాంగ్రెస్ పార్టీ ఏంది దాని పవర్ సత్తా ఎలా ఉంటుందో తెలియని బచ్చా కేటీఆర్ ముందు నీ విలువలు తెలుసుకో నీ కుటుంబ సమస్యలు తెలుసుకో అవన్నీ తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడు అప్పుడు దానికి నేనే సమాధానం నీకు చెబుతాను, లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ ప్రజల దగ్గర వసూలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును బూడిదతో నిర్మాణాలు చేసి పర్సంటేజీలకు అలవాటు పడ్డ మీ కుటుంబం ఇక ముందుకు సాగదని ఇప్పటివరకు బ్రేక్లు ప్రజలు వేశారని వ్యాఖ్యానించారు, అసలు తెలంగాణలో ఏముందని ఉన్న భూములను నాయనా చెల్లెలు, హరీష్ రావు, నీ చెల్లె, నీ గుంపు మొత్తం స్వాహా చేసింది, నిరుపేదలకు గూడు కట్టించడానికి కనీసం ఖాళీ స్థలాలు కూడా లేకుండా చేసిన ఘనత మీకు దక్కిందని స్పష్టంగా చెప్పవచ్చు ఇందులో ఎలాంటి సందేహం లేదని ప్రజలకు తెలిసింది, అర్ధ ఎకరా భూమి లేని వాళ్ళు మీరు మీకు ఫామ్ హౌస్ ఎందుకయ్యా... వచ్చేటప్పుడు పోయేటప్పుడు తీసుకుపోయేది ఏమీ లేదు... అనే గురు బోధ పాట ఉంది విను ఒకసారి. చిలిపి చేష్టలు మాని పాత సినిమాలలో టికెట్ల కోసము చిల్లరగా కొట్లాడుకుంటుంటారు, నీ పద్ధతి కూడా అలాగనే ఉంది, నీ ఎమ్మెల్యేలకు కూడా అదే నేర్పినావు, ఏమైనా వేదికమే వేదికల పైన మాట్లాడితే ఒక్క మాట కూడా నీ ఎమ్మెల్యేలకు సక్కగా రాదు, నీ మాటల్లో ఉంటే నీ దగ్గర పెట్టుకో ఖబర్దార్ బిడ్డ..

## పటాన్‌చెరు బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్చెరు ప్రతినిధి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పట్టు పండుగ అయిన బోనాల సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని వివిధ దేవాలయాలు కాలనీల్లో నిర్వహించిన బోనం సమర్పణ, ఘట్టాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పండుగ భక్తుల నమ్మకాన్ని ప్రతిబింబించే పర్వదినమని పేర్కొన్న ఆయన, ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంటిలో శాంతి, సంపద, సుఖసంతోషాలు నిండిపోవాలని, అమ్మవారి కృపతో ప్రజలంతా ఆరోగ్యంగా, విజయవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, %+వీ=% యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమం మరియు సాయి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో కూడా ప్రిథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మవారికి తమ భక్తిని అర్పించారు. పట్టణంలోని సమైక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ తరహా కార్యక్రమాలను యువత ప్రోత్సహించడం అభినందనీయమని ప్రిథ్వీరాజ్ ప్రశంసించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559